ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి
బుధవారం | 01 జులై, 2026 | పేజీలు :08




2

**జగిత్యాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే ధ్యేయం**




# రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత

## విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలకు రాయబారులుగా మారాలి : కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం

**ప్రజాపక్షం/కరీంనగర్ :** కరీంనగర్ నగరంలోని జ్యోతినగర్‌లో ఉన్న సెయింట్ ఆల్ఫోన్స్ హైస్కూల్‌లో మంగళవారం నిర్వహించిన ప్రతీ ఒక్కరికి భద్రతపై అవగాహన అనే కార్యక్రమంలో కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ముఖ్య అతిథిగా పాల్గొని రోడ్ సైన్ చార్టును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల్లో అత్యధిక శాతం మానవ తప్పిదాల వల్లే జరుగుతున్నాయని తెలిపారు. విద్యార్థులు 18 సంవత్సరాల వయస్సు పూర్తయ్యే వరకు, చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ పొందే వరకు ఎలాంటి మోటారు వాహనాలు నడపకూడదని సూచించారు. ట్రాఫిక్ నియమాలను తాము పాటించడమే కాకుండా కుటుంబ సభ్యులు, స్నేహితులు, బంధువులకు కూడా అవగాహన కల్పించి రోడ్డు భద్రతకు రాయబారులుగా నిలవాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో నిర్వహించిన రోడ్డు భద్రత క్విజ్ పోటీలో సరైన సమాధానాలు చెప్పిన విజేతలకు కమిషనర్ ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీలను బహుమతులుగా అందజేసి అభినందించారు. అలాగే పాఠశాల విద్యార్థుల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించేందుకు నిరంతరం కృషి చేస్తున్న సేవర్ ఇండియన్ రోడ్స్ సభ్యుల సేవలను కమిషనర్ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సెయింట్ ఆల్ఫోన్స్ హైస్కూల్ ప్రిన్సిపాల్ సంతోష్ రెడ్డి, విశ్వనాథ్ బలరామ్, ఘనశ్యామ్ ఓజా, రూపక్ ముండాడా, మొహమ్మద్ అబ్దుల్ అస్లాం, అమీనా, పాఠశాల ఉపాధ్యాయులు, సుమారు 1000 మంది విద్యార్థులు పాల్గొన్నారు.




# యూరియా కొరత లేదు

- రైతులు ఆందోళన చెందవద్దు
- ఫెర్టిలైజర్ యాప్‌తో 50 వేలకు పైగా యూరియా కొనుగోలు
- యాప్ నుంచి రైతులు బుక్ చేసుకోవాలి
- యాప్‌ను అప్‌డేట్ చేసుకోవాలి
- రైతు వేదికలు, పిఏసిఎస్‌లు, ప్రైవేట్ డీలర్ల వద్ద సహాయకులు
- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** జిల్లాలో యూరియా కొరత లేదని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, రైతులు ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. ఫెర్టిలైజర్ యాప్, ఎరువుల సరఫరా తదితర అంశాలపై అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, అదనపు ఎస్పీ చంద్రయ్య, వ్యవసాయ శాఖ ఇతర శాఖల అధికారులతో కలిసి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సమీక్ష సమావేశం నిర్వహించారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. జిల్లాలో ఫెర్టిలైజర్ యాప్ సేవలు రైతులు సద్వినియోగం చేసుకుంటున్నారని తెలిపారు. ఈ సీజన్లో 19,513 రైతులు 60,254 సంచుల యూరియా యాప్ ద్వారా బుకింగ్ చేసుకున్నారని, తమ సమీపంలోని షాప్‌ల ద్వారా 50,283 సంచులు తీసుకువెళ్లారని వెల్లడించారు. ఇంకా 9,830 సంచులు తీసుకువెళ్లాల్సి ఉందని తెలిపారు. జిల్లాలో ఇంకా 12,292 సంచులు నిలువలు ఉన్నాయని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు మేరకు జిల్లాలోని 20 రైతు వేదికలు, అన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, ప్రైవేట్ డీలర్ల వద్ద ఎరువుల నిలువలు ఉన్నాయని స్పష్టం చేశారు. రైతులకు సహాయం చేసేందుకు అన్ని చోట్ల సిబ్బంది ఉన్నారని తెలిపారు. ఫెర్టిలైజర్ యాప్ అప్డేట్ చేసుకోవాలని, యూరియా నిలువులు దానిలో చూపించకపోతే ఆందోళనకు గురికాకుండా దానిని రిఫ్రెష్ చేయాలని సూచించారు. రైతులు ఎవరైనా యూరియా సరఫరాలో సమస్యలు ఎదుర్కొంటే తరువాయి 2లో...

## తనిఖీ కేంద్రాల తొలగింపు అక్రమ రవాణాకు గ్రీన్ సిగ్నలా?



8

## అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి




8

## గుండెపోటని నమ్మించి.. భర్త హత్య..?



2

## యూరియా కొరత లేదు

**(మొదటిపేజీ తరువాయి)**

సమీప వ్యవసాయ అధికారులను సంప్రదించాలని సూచించారు. అవసరానికి మించి యూరియా కొనుగోలు చేయకుండా, శాస్త్రీయ పద్ధతిలో వినియోగించాలని రైతులను కోరారు. కొందరు సోషల్, ఇతర మాధ్యమాల్లో ప్రచారం చేస్తున్న అసత్య ప్రచారాలు నమ్మవద్దని సూచించారు. పంటల సాగుకు అనుగుణంగా ఎరువులు అందుబాటులో ఉంటాయని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ వెల్లడించారు. ఈ సీజన్‌కు సరిపడా ఎరువుల నిల్వలను జిల్లాలోనే సిద్ధంగా ఉంచాలని మార్క్ ఫెడ్ అధికారులను ఆదేశించారు. ఎరువులు పక్కదారి పట్టకుండా పోలీసులు వ్యవసాయ అధికారులు చూడాలని స్పష్టం చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా చూడాలని సూచించారు. ఈ సమావేశంలో డీఆర్డీఓ లక్ష్మీ నారాయణ, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా సహకార అధికారి రామకృష్ణ, జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, మార్క్ ఫెడ్ అధికారి హబీబ్ పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామ పరిధిలోని మానేరు వాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఒక ట్రాక్టర్‌ను పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం సోమవారం రాత్రి మానేరు వాగు నుండి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్నట్లు పోలీసులకు ముందస్తు సమాచారం అందింది. దీనితో నిఘా పెట్టిన పోలీసులు, నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకున్నారు. వాహనాన్ని పోలీస్ స్టేషన్‌కు తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

## అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే ధ్యేయం

**ప్రజాపక్షం/జగిత్యాల టౌన్ :** జగిత్యాల పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే మా ప్రధాన ధ్యేయమని మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి పేర్కొన్నారు. జగిత్యాల పురపాలక సంఘ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ వాణి శ్రీనివాస్ అధ్యక్షతన మే నెల2026 కౌన్సిల్ అత్యవసర సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా 2 బిహెచ్‌కె కాలనీలో కొత్త విద్యుత్ స్తంభాలకు అవసరమైన ఎల్ఇడి స్ట్రీట్ లైట్ల కొనుగోలు, జగిత్యాల పట్టణ పరిధిలో వీధి దీపాల నిర్వహణ కోసం ఎల్ఇడి స్ట్రీట్ లైట్ల కొనుగోలు, వీధి దీపాలు, హైమాస్, సెంట్రల్ లైటింగ్ నిర్వహణకు అవసరమైన ఎలక్ట్రికల్ స్పేర్ పార్ట్స్ కొనుగోలు వంటి పనులకు రూ.30 లక్షల అంచనా వ్యయంతో పరిపాలనా అనుమతులు మంజూరు చేస్తూ కౌన్సిల్ తీర్మానించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు, నాణ్యమైన వీధి వెలుగులు అందించడమే మున్సిపాలిటీ లక్ష్యమని తెలిపారు. వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు చైర్‌పర్సన్ త్వరితగతిన పూర్తి చేయుటకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో వైస్ చైర్‌పర్సన్ జీనత్ పర్వీన్ మునీరుద్దీన్, మున్సిపల్ కమిషనర్ కె. సత్యప్రణవ్, తదితరులు ఉన్నారు.

# బిఆర్ఎస్ ప్రజలకు అండగా నిలబడుతుంది

### రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి



**ప్రజాపక్షం/రాయికల్ :** బిఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన పోరాడుతుందని, ప్రజలకు అండగా ఉంటుందని పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు. మంగళవారం రాయికల్ పట్టణంలోని వివిన్ గార్డెన్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి, జిల్లా పరిషత్ తొలి మాజీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు ఆశించిన ఫలాలు అందించడం లేదు అని అన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా దూర దృష్టితో ప్రజలకు ఫలాలు అందాలని పథకాలు అందజేశారు. ఇప్పుడు ఆ పథకాలు ప్రజలకు అందడం లేదని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను కూడా అమలు చేయడం లేదు అని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన పోరాడుతుందని ప్రజలకు అండగా నిలబడుతుందని అన్నారు. రాబోయే రోజులలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చి కేసీఆర్ ముఖ్యమంత్రి చేసే దిశగా పని చేయాలని దిశ నిర్దేశించారు.ఈ కార్యక్రమంలో యువజన నాయకులు తాటిపర్తి సీకే రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ కటక్కం రవి, వైస్ చైర్ పర్సన్ సౌజన్య శ్రీధర్ రెడ్డి, బీఆర్ఎస్ సర్పంచులు నల్ల స్వామిరెడ్డి, గుమ్మడి సంతోష్, గంగాధర్ నాయకులు గోపు మాధవి రాజిరెడ్డి, అనిల్, బర్కం మల్లేశం, రమేష్, ఎద్దండి భూమన్న, రాణి సాయి, గంగాధర్, రాకేష్ నాయక్ బత్తిని భూమన్న మరియు వివిధ హోదాల్లో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

# వర్షాకాల సన్నద్ధతపై మున్సిపల్ కౌన్సిల్ ప్రత్యేక దృష్టి

### సాధారణ సమావేశంలో డ్రైనేజీల శుభ్రత, సిసి రోడ్లు- డ్రైనేజీల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని నిర్ణయం



**ప్రజాపక్షం/మెట్‌పల్లి :** మెట్‌పల్లి మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం మున్సిపల్ చైర్పర్సన్ మైలారపు లింబాద్రి అధ్యక్షతన సాధారణ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో పట్టణంలోని అన్ని వార్డుల్లో డ్రైనేజీల పూడికను తొలగించి పూర్తిస్థాయిలో శుభ్రపరిచే పనులు చేపట్టాలని, వర్షపు నీరు ఎక్కడా నిల్వ కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కౌన్సిలర్లు అధికారులకు సూచించారు. అదేవిధంగా పట్టణ అభివృద్ధిలో భాగంగా నూతన సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని కోరారు. దీనిపై స్పందించిన చైర్‌పర్సన్ మైలారపు లింబాద్రి, కౌన్సిల్ సభ్యుల సూచనల మేరకు వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని అన్ని వార్డుల్లో పారిశుధ్య నిర్వహణను మరింత మెరుగుపరుస్తామని, అవసరమైన అభివృద్ధి పనులను ప్రాధాన్యతతో చేపడతామని తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకారి నవీన్, మున్సిపల్ కమిషనర్ డి.శ్రీనివాస్ గౌడ్,కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# గుండెపోటని నమ్మించి.. భర్త హత్య..?

**ప్రజాపక్షం/ఎడపల్లి :** నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం అంబం(వై) గ్రామంలో ఘోర కలకలం రేగింది. గుండెపోటుతో చనిపోయాడంటూ భార్య ఆడిన నాటకం అంత్యక్రియల వేళ బట్టబయలైంది. మృతుడి గొంతుపై లోతైన గాయం ఉండటాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో ఈ దారుణం వెలుగు చూసింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. అంబం(వై) గ్రామానికి చెందిన ఓనె మహిపాల్(28) అనే యువకుడు సోమవారం ఉదయం గుండెపోటుతో మరణించాడని అతని భార్య స్వరూప ఇరుగు పొరుగు వారికి బంధువులకు తెలిపింది. దీంతో విషాదంలో మునిగిపోయిన కుటుంబ సభ్యులు, గ్రామస్తులు అంత్యక్రియలకు ఏర్పాట్లు చేశారు. అయితే సాంప్రదాయం ప్రకారం అంత్యక్రియల ముందు మహిపాల్ శవానికి స్నానం చేయిస్తుండగా, అతని గొంతుపై పెద్ద ఘాటు ఉండటాన్ని స్థానికులు గమనించారు. భార్య చెప్పిన దానికి, శవంపై ఉన్న గాయానికి పొంతన లేకపోవడంతో అనుమానం వచ్చిన గ్రామస్తులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే ఎడపల్లి పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని శవాన్ని పరిశీలించారు. గొంతుపై ఉన్న గాయాన్ని బట్టి ఇది గుండెపోటు మరణం కాదని, ముమ్మాటికి అనుమానస్పద మృతిగా నిర్ధారించారు. అనంతరం శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మహిపాల్ మృతిపై గ్రామంలో రకరకాల చర్చలు నడుస్తున్నాయి. గొంతుపై అంత పెద్ద గాయం ఉన్నప్పటికీ భార్య స్వరూప దానిని దాచిపెట్టి గుండెపోటుగా చిత్రీకరించడం వెనుక పెద్ద కుట్ర ఉందని స్థానికులు బలంగా నమ్ముతున్నారు. భార్య స్వరూప మరొక వ్యక్తితో కలిసి ఈ హత్యకు పాల్పడి ఉండవచ్చని గ్రామస్తులు అనుమానిస్తున్నారు. మహిపాల్ మృతిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పోస్టుమార్టం నివేదిక వచ్చిన తరువాతే మరణానికి గల ఖచ్చితమైన కారణాలు తెలుస్తాయని ఆ నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని పోలీసులు పేర్కొంటున్నారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర సంచలనం సృష్టించింది.

# మధ్యాహ్న భోజన కార్మికులకు మెనూ చార్జీలు పెంచాలి

### గ్యాస్ సిలిండర్ ప్రభుత్వమే సరఫరా చేయాలి

### మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళన




**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** మధ్యాహ్న భోజనం కార్మికులకు మెనూ చార్జీలు పెంచాలని జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ఏఐటీయూసీ అనుబంధ సంఘం మధ్యాహ్న భోజనం పథకం వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు, మధ్యాహ్న భోజనం పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మీసం లక్ష్మణ్ మాట్లాడారు. గ్యాస్ సిలిండర్, కోడిగుడ్లు, నిత్యవసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగాయని ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు పెంచాలన్నారు. ఒకటో తరగతి నుండి 5వ తరగతి వరకు ఆరు రూపాయల 50 పైసలు ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు పది రూపాయలు ఈ మెనూ చార్జీలతో పిల్లలకు రెండు కూరలు వండాలని ఉపాధ్యాయులు ఒత్తిడి పెడుతున్నారని, ప్రభుత్వం చెల్లించేది మెనూలో ఒకటే కర్రకి డబ్బులు చెల్లిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు హైకోర్టు స్కీం వర్కర్లందర్నీ రెగ్యులర్ చేయాలని కనిష్ఠ వేతనాలు 26,000 అమలు చేయాలని డిమాండ్ చేశారు. మెనూ చార్జీలు పెంచాలని, పెంచుకుంటే వచ్చే నెల 10వ తారీఖు నుంచి ఎమ్మెల్యేల, ఎంపీల క్యాంపు కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. మర్రి విజయ, బి రెడ్డి లక్ష్మి, జ్యోతి, ఎండి జబేదా, నర్సవ్వ, రేఖ, మహేశ్వరి, రజిత, లావణ్య, మమత, పోచ మ్మ, కొమరవ్వ, సత్తవ్వ, లక్ష్మి, వరలక్ష్మి, రాజవ్వ పాల్గొన్నారు.

## కన్న కృష్ణకు ఘన సత్కారం

**ప్రజాపక్షం/కరీంనగర్ టౌన్ :** కరీంనగర్ నగరపాలక సంస్థ కోఆప్షన్ సభ్యులుగా నూతనంగా నియామకమైన జిల్లా యోగా సంఘం అధ్యక్షులు కన్న కృష్ణను మంగళవారం ఉమ్మడి జిల్లా ఒలింపిక్ సంఘం ప్యాట్రన్, మానేరు విద్యా సంస్థల అధినేత కడారి అనంత రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. కన్న కృష్ణ నగరపాలక సంస్థ కోఆప్షన్ సభ్యుడిగా ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు శాలువా కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కడారి అనంతరెడ్డి మాట్లాడుతూ కన్న కృష్ణ సామాజిక, క్రీడా రంగాలలో అందిస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. కో ఆప్షన్ సభ్యుడిగా ఆయన నియామకం కరీంనగర్ క్రీడా రంగానికి నగర అభివృద్ధికి మరింత దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఒలింపిక్ సంఘం ఉపాధ్యక్షులు తుమ్మల రమేష్ రెడ్డి, జిల్లా సైక్లింగ్ సంఘం అధ్యక్షులు బుర్ర మధుసూదన్ రెడ్డి, ప్రముఖ వైద్యులు రాజభాస్కర్ రెడ్డితోపాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## సంఘాల బలోపేతానికి కృషి

**ప్రజాపక్షం/కరీంనగర్ టౌన్ :** మున్నూరు కాపు సంఘాలను గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు మరింత బలోపేతం చేయడంతోపాటు విద్యార్థుల కోసం జిల్లాలవారీగా వసతి గృహాలు ఏర్పాటు చేయాలని కొత్తపల్లి మండలం బద్దిపల్లి మున్నూరు కాపు సంఘం ప్రతినిధులు మున్నూరు కాపు కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తిని కోరారు. మంగళవారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేసిన ప్రతినిధులు విద్య, ఉపాధి, స్వయం ఉపాధి, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల అమలు, యువతకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడం అర్హులకు ఆర్థిక సహాయం అందించడం వంటి అంశాలను ప్రస్తావించారు. వినతులను ఆలకించిన రాష్ట్ర చైర్మన్ శ్రీరామ్ చక్రవర్తి మున్నూరు కాపు సమాజ అభ్యున్నతే తన లక్ష్యమని పేర్కొన్నారు. సంఘాల బలోపేతం, విద్యార్థుల వసతి గృహాల ఏర్పాటు, యువతకు ఉపాధి అవకాశాల కల్పన కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు సందీప్ పటేల్‌తోపాటు పలువురు నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి షూటింగ్ పోటీల్లో సిద్ధార్థ విద్యార్థికి రజత పతకం



**ప్రజాపక్షం/కరీంనగర్ :** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో 8 రోజుల పాటు రాష్ట్ర రైఫిల్ షూటింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ 12వ తెలంగాణ రాష్ట్ర స్థాయి రైఫిల్ షూటింగ్ పోటీలలో రాష్ట్ర వ్యాప్తంగా 1260 మంది షూటర్లు పాల్గొన్నారు. ఇందులో కరీంనగర్‌లోని సిద్ధార్థ విద్యాసంస్థల విద్యార్థిని సబ్ జూనియర్స్ గర్ల్స్ విభాగంలో 9వ తరగతి చదువుతున్న కె.హైంద్రిక ఉత్తమ ప్రతిభ కనబర్చి రజత పతకం సాధించి, అక్టోబర్ నెలలో జరగబోయే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయినది. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థినిని చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి అభినందిస్తూ, పాఠశాలకు, తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ దాసరి స్వప్న రెడ్డి, ఉపాధ్యాయ బృందం, ఇతర విద్యార్థులు ఎంపికైన విద్యార్థినిని అభినందించారు.

## పారదర్శకంగా సర్ ప్రక్రియ

### సిపిఐ సిరిసిల్ల పట్టణ కార్యదర్శి పంతం రవి

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ఓటర్ల జాబితా సవరణ (సర్) ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించాలని పంతం రవి డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ప్రకటన విడుదల చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం దేశవ్యాప్తంగా చేపడుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్ ) కార్యక్రమం పేరుతో కోట్లాది మంది పేదలు, వలస కార్మికులు, గిరిజనులు, దళితులు, మైనారిటీలు, అట్టడుగు వర్గాల ఓటు హక్కులు ప్రమాదంలో పడే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఎన్నికల జాబితాల్లో పేర్ల సవరణ, కొత్త ఓటర్ల నమోదు, మరణించిన లేదా ఇతర ప్రాంతాలకు మారిన వారి పేర్ల తొలగింపు వంటి ప్రక్రియలు పారదర్శకంగా జరగాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం అమలు చేస్తున్న సర్ విధానం అనేక సందేహాలకు తావిస్తోందని అన్నారు.

## సిరిపూర్ సహకార సంఘంలో వారోత్సవాలు

**ప్రజాపక్షం/ మల్లాపూర్ :** మండలంలోని సిరిపూర్ గ్రామంలో ని సహకార సంఘంలో సంఘ వారోత్సవాలను చైర్మన్ అంజిరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ మేరకు పిఎసిఎస్ కార్యాలయం ఆవరణలో సంఘ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీబీ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ దిలీప్, సీఈవో రాజేశ్వర్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## దోమల నివారణకు చర్యలు తీసుకోవాలి

**ప్రజాపక్షం/జగిత్యాల టౌన్ :** వర్షాకాలం నేపథ్యంలో పట్టణంలో దోమలు, ఈగల నివారణ చర్యలు, పారిశుద్ధ్య పనులు నాణ్యత ప్రమాణాలతో చేయాలని జగిత్యాల పురపాలక సంఘం 50వ వార్డు కౌన్సిలర్ ములస్తం లావణ్య మహేష్ మంగళవారం మున్సిపల్ చైర్‌పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్, కమిషనర్ సత్య ప్రణవ్ లకు వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగిత్యాల పట్టణ ప్రజలకు వ్యాధులు రాకుండా కొత్త నీరు సరఫరా చేయాల్సిన బాధ్యత మున్సిపాలిటీపై ఉందన్నారు. దోమల నివారణకు, మురికి కాలువల శుభ్రానికి గత కౌన్సిల్‌లో రూ.25 లక్షలు, పారిశుద్ధ్య కార్మికులకు ఆప్రాన్లు, బూట్లు వంటి రక్షణ పరికరాలకు రూ.9 లక్షలు బడ్జెట్ కేటాయించారని గుర్తుచేశారు. ఈ నిధులు దుర్వినియోగం కాకుండా నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ఖర్చు చేయాలని కోరారు. వర్షాకాలంలో రోడ్లు, గుంతల్లో నీరు నిలవకుండా స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని, హోటళ్లు, టిఫిన్ సెంటర్ల వద్ద ఈగలు, దోమలు పెరగకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలి

**ప్రజాపక్షం/మల్లాపూర్ :** మేజర్ గ్రామ పంచాయతీ మల్లాపూర్ గ్రామ అభివృద్ధికి గ్రామస్తులంతా సహకరించాలని సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్ అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలోని పెద్ద పోచమ్మ ఆలయం,కమ్మరి బండ కాలనీలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు 15 లక్షల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేసి పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ముష్కరి రమేష్ కొంపల్లి రాకేష్ ఏనుగంటి నరేష్, శనిగరపు నరేష్, సామాజిక కార్యకర్త ఏనుగు వెంకట్ రెడ్డి, తదితరులున్నారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయాలి

**ప్రజాపక్షం /మెట్‌పల్లి :** ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేసి నిరుపేద విద్యార్థులను ఆదుకోవాలని కోరుతూ బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో మంగళవారం మెట్‌పల్లి ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షుడు జెట్టి నరేంద్ర మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయకపోవడంతో వేలాది మంది నిరుపేద విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

# వృద్ధులకు టాస్కా అండగా నిలుస్తుంది

### రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్



**ప్రజాపక్షం /మెట్‌పల్లి :** వృద్ధుల హక్కుల పరిరక్షణకు తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ (టాస్కా) నిరంతరం అండగా నిలుస్తోందని రాష్ట్ర కార్యదర్శి, సీనియర్ న్యాయవాది హరి అశోక్ కుమార్ అన్నారు.15వ ప్రపంచ వృద్ధుల వేధింపుల నిరోధక అవగాహన దినోత్సవాన్ని పురస్కరించుకుని టాస్కా మెట్‌పల్లి డివిజన్ శాఖ అధ్యక్షుడు ఓజ్జల బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం మెట్‌పల్లిలోని బ్రహ్మంగారి గుడి ఆవరణలో అవగాహన సదస్సు నిర్వహించారు.సదస్సుకు ముందు పాత బస్టాండ్ నుంచి బ్రహ్మంగారి గుడి వరకు వృద్ధులపై వేధింపులను అరికట్టాలని నినాదాలతో సీనియర్ సిటిజెన్లు ర్యాలీ నిర్వహించారు. అనంతరం వయోవృద్ధుల వేధింపుల నివారణపై టాస్కా రూపొందించిన అవగాహన ప్రచార పత్రికలను హరి అశోక్ కుమార్ ఆవిష్కరించారు. వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన 24 మంది సీనియర్ సిటిజెన్లను రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.సి. హన్మంత్ రెడ్డి, బర్ల సాయన్నలు మెమెంటోలు, చట్టం పిలుపు పుస్తకాలను అందజేసి పట్టు శాలువాలతో ఘనంగా సన్మానించారు. సదస్సులో హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ, జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో జిల్లా సంక్షేమ అధికారి ఆడెపు భాస్కర్, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి, మెట్‌పల్లి ఆర్డీవో నర్సింహారావుల సహకారంతో వృద్ధుల సమస్యల పరిష్కారంలో జగిత్యాల జిల్లా రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలిచిందన్నారు. తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసి వేధింపులకు గురిచేసే వారసులపై చట్టప్రకారం ఆరు నెలల వరకు జైలు శిక్షతో పాటు జరిమానా విధించే అవకాశం ఉందని తెలిపారు. మోసపూరితంగా ఆస్తులు తమ పేర్లకు మార్చుకుని వృద్ధులను పోషించని పక్షంలో ఆస్తులను తిరిగి వారి పేర్లకు మార్చే అధికారం అధికారులకు ఉందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు తల్లిదండ్రులను పోషించకపోతే వారి వేతనం నుంచి చట్టప్రకారం భరణం మంజూరు చేసే నిబంధనలు అమల్లో ఉన్నాయని వివరించారు. ప్రభుత్వ ఉద్యోగుల తల్లిదండ్రుల పోషణ చట్టం అమలుకు చర్యలు తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

### బాసర ట్రిపుల్ ఐటిలో సీట్లు సాధించిన

# జడ్పీ బాలికల పాఠశాల విద్యార్థులు

**ప్రజాపక్షం/రాయికల్ :** రాయికల్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యను అభ్యసించిన విద్యార్థులు తాలూకా శ్రీరామ్, గుమ్మడి అక్షర ప్రతిష్టాత్మకమైన బాసర ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించి పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాఘవులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు కృషి,పట్టుదలతో ఉన్నత లక్ష్యాలను సాధించగలరని ఈ విద్యార్థులు నిరూపించారని అన్నారు.భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి పాఠశాల,తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా విద్యార్థులను ఉపాధ్యాయులు పొన్నం రమేష్, రవీందర్,మల్లేశం,నాగరాజు,పద్మజ,తిరుమల గంగాధర్ శివానందం యాస్మిన్ ఫాతిమా శ్రీకాంత్ అభినందించి,వారి ఉన్నత విద్యాభ్యాసంలో మరిన్ని విజయాలు సాధించాలని శుభాకాంక్షలు తెలిపారు.విద్యార్థుల ఈ విజయం పాఠశాలలో ఆనందోత్సాహాలను నింపగా,తోటి విద్యార్థులకు స్ఫూర్తిగా నిలిచిందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.

# పరిశుభ్ర మెట్‌పల్లి లక్ష్యంగా మరో ముందడుగు

**ప్రజాపక్షం /మెట్‌పల్లి :** మెట్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని గోధూర్ రోడ్డులో ఉన్న డంపింగ్ యార్డ్‌లో రాష్ట్ర ఆర్థిక సంఘం (ఎస్ఎఫ్‌సీ) నిధుల నుంచి రూ.50 లక్షల వ్యయంతో నిర్మించనున్న డీఆర్‌సీసీ (డ్రై రిసోర్స్ కలెక్షన్ సెంటర్) షెడ్ నిర్మాణ పనులకు తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగ్ రావు భూమి పూజ నిర్వహించి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారం లింబాద్రి, మున్సిపల్ కమిషనర్ డి.శ్రీనివాస్ గౌడ్,మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్తో కలిసి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు.అనంతరం జువ్వాడి నర్సింగ్ రావు మాట్లాడుతూ డీఆర్‌సీసీ షెడ్ నిర్మాణంతో పట్టణంలోని ఘన వ్యర్థాల నిర్వహణ మరింత శాస్త్రీయంగా, సమర్థవంతంగా సాగుతుందని తెలిపారు.ఈ ప్రాజెక్టు పరిశుభ్ర మెట్‌పల్లి లక్ష్య సాధనలో కీలక పాత్ర పోషిస్తుందని, పట్టణ పరిశుభ్రతకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో మున్సిపాలిటీ ప్రాధాన్య క్రమంలో చర్యలు చేపడుతోందన్నారు.

# బీసీ స్కాలర్షిపులు వెంటనే విడుదల చేయాలి

**ప్రజాపక్షం/జగిత్యాల టౌన్ :** బీసీ విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీ నారాయణ మంగళవారం పేర్కొన్నారు.ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం బీసీ విద్యార్థులకు సంబంధించిన సుమారు రూ.8,500 కోట్ల స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇంటర్మీడియట్ నుంచి ఉన్నత విద్య వరకు చదువుతున్న ప్రతి అర్హ విద్యార్థికి ఎలాంటి జాప్యం లేకుండా స్కాలర్‌షిప్‌లు అందించాలని కోరారు. ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్, డిగ్రీ కళాశాలల బంద్‌ను మరింత ఉధృతం చేయడంతో పాటు ఐదు లక్షల మంది విద్యార్థులతో భారీ ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకుడు వెన్న మహేష్,ఎస్సీ, ఎస్టీ,బీసీ జిల్లా జేఏసీ అధ్యక్షుడు మానాల కిషన్, జిల్లా జేఏసీ నాయకుడు దూడ తిరుపతి,బీసీ సంక్షేమ సంఘం జగిత్యాల మండల అధ్యక్షుడు బిందెల మల్లయ్య, రాష్ట్ర యూత్ కోఆర్డినేటర్ హృషికేష్, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద మహిళకు రూ.1.33 లక్షలు సాయం

**ప్రజాపక్షం/ధర్మపురి :** అప్పుల బాధ భరించలేక కొన్ని నెలల క్రితం భర్త ఆత్మహత్యకు పాల్పడగా, అంగవైకల్యంతో ఇద్దరు కుమారుల పోషణ బాధ్యతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న నిరుపేద బాధిత మహిళకు ఫేస్ బుక్ మిత్రులు రూ.1.33 లక్షలు సాయం అందించి అండగా నిలిచారు. ధర్మపురి మండలం నేరెళ్ల గ్రామానికి చెందిన మంద సునీతనరేష్ దంపతులకు ఇద్దరు కుమారులు. నరేష్ అప్పుల బాధతో కొన్ని నెలల క్రితం ఆత్మహత్యకు పాల్పడ్డాడు.సునిత ఎడమ కాలుకు ఇన్ఫెక్షన్ సోకడంతో 8 నెలల క్రితం కాలును తొలగించారు. మరో కాలు కూడా తొలగించాల్సి ఉంటుందని వైద్యులు తెలిపారు. బాధిత మహిళ సమస్యను వివరిస్తూ ధర్మపురి చెందిన సామాజిక సేవకుడు రేణికుంట రమేష్ ఇటీవల ఫేక్ బుక్ లో పోస్ట్ చేసి సాయం అందించాలని కోరాడు. ఎన్నారైలు స్పందించి సునిత బ్యాంకు ఖాతాకు రూ.1.33 లక్షలు విరాళాలు అందించారు.

## మంత్రి శ్రీధర్ బాబు దంపతులపై అసత్య ప్రచారాలు మానుకోవాలి

**ప్రజాపక్షం /మెట్‌పల్లి :** మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఆయన సతీమణి (సీనియర్ ఐఏఎస్ అధికారిణి)పై సోషల్ మీడియాలో జరుగుతున్న అసత్య ప్రచారాలను తీవ్రంగా ఖండిస్తూ మెట్‌పల్లి కాంగ్రెస్ నాయకులు ఘాటు హెచ్చరికలు జారీ చేశారు. డీప్‌ఫేక్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వంటి సాంకేతికతను దుర్వినియోగం చేస్తూ అనుచిత పోస్టులు చేస్తున్న మంథని బీఆర్ఎస్ నాయకులు వెంటనే అలాంటి చర్యలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు.టీ.పి.సి.సి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, గౌరవప్రదమైన పదవుల్లో ఉన్న మంత్రి, సీనియర్ ఐఏఎస్ అధికారిణిపై అసత్య ప్రచారాలు చేయడం బాధ్యతారాహిత్యమని విమర్శించారు. ఇటువంటి చిల్లర రాజకీయాలకు పాల్పడే వారికి ప్రజలే తగిన సమయంలో బుద్ధి చెబుతారని పేర్కొన్నారు.మంత్రి శ్రీధర్ బాబుకు మంథని నియోజకవర్గంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా మంచి పేరు, విశేష ప్రజాభిమానం ఉందని, ఈ విషయాన్ని బీఆర్ఎస్ నాయకులు గుర్తుంచుకోవాలని సూచించారు. వ్యక్తిగత దూషణలు, అసత్య ప్రచారాలు కొనసాగితే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. సోషల్ మీడియా వేదికగా తప్పుడు ప్రచారం, వ్యక్తిగత దాడులకు పాల్పడితే చట్టపరంగానూ, రాజకీయంగానూ తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## ధర్మపురి పట్టణాభివృద్ధికి కృషి

**ప్రజాపక్షం/ధర్మపురి :** ధర్మపురి పట్టణ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగాలని దీనికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని పురపాలక చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి అన్నారు.ధర్మపురి పురపాలక సంఘం కార్యాలయంలో మంగళవారం చైర్ పర్సన్ నాగలక్ష్మి అధ్యక్షతన మున్సిపల్ సాధారణ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో మొత్తం 33 ఎజెండా అంశాల తోపాటు మున్సిపల్ పరిధిలో చేపట్టాల్సిన వివిధ అభివృద్ధి పనులపై సభ్యులు విస్తృతంగా చర్చించారు. అనంతరం 33 అంశాలను ఏకగ్రీవంగా సభ్యులు ఆమోదించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మామిల్ల శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ ఇందారపు రామయ్య,కౌన్సిల్ సభ్యులు,కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు

## ప్రైవేట్ పాఠశాలల ఫీజుల దోపిడీని అరికట్టాలి

### ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మంద రాకేష్

**ప్రజాపక్షం/జగిత్యాల :** ప్రైవేట్ పాఠశాలల ఫీజుల దోపిడిని అరికట్టాలని Aisf రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మంద రాకేష్ డిమాండ్ చేశారు.జగిత్యాల జిల్లాలోని పలు ప్రైవేట్ ,కార్పొరేట్ పాఠశాలల్లో జరుగుతున్న విపరీతమైన ఫీజుల దోపిడీ,నిబంధనల ఉల్లంఘనలపై aisf ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ సూపరిండెంట్ విజయ్ కుమార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం రాకేష్ మాట్లాడుతూ జిల్లాలోని పలు పాఠశాలల్లో విద్యా చట్టాలు, ప్రభుత్వ నిబంధనలు పూర్తిగా ఉల్లంఘించబడుతున్నాయని ఆరోపించారు.ప్రభుత్వం నిర్ణయించిన ఫీజుల నిబంధనలను బేఖాతరు చేస్తూ, తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితిని ఆసరాగా చేసుకుని పాఠశాలలు అక్రమంగా భారీ ఫీజులు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. విద్యార్థులకు అవసరమైన కనీస సదుపాయాలైన సురక్షితమైన తాగునీరు, తగినంత మంది అర్హత గల ఉపాధ్యాయులు, ఆటస్థలం, సరైన వెంటిలేషన్ ఉన్న తరగతి గదులు కల్పించడంలో ఈ యాజమాన్యాలు పూర్తిగా విఫలమయ్యాయన్నారు.

## మిత్రుడి జ్ఞాపకార్థం ఫ్రెండ్స్ కల్చరల్ ఆధ్వర్యంలో అన్నదానం

**ప్రజాపక్షం /మెట్‌పల్లి :** చిన్ననాటి నుంచి కలిసి పెరిగి స్నేహబంధాన్ని పంచుకున్న మిత్రుడు మైలారపు ప్రశాంత్ (సురేష్) ఇటీవల అకాల మరణం చెందడంతో ఆయన జ్ఞాపకార్థం ఫ్రెండ్స్ కల్చరల్ సభ్యులు మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అమ్మ చారిటబుల్ ట్రస్ట్ సహకారం అందించింది.ఈ సందర్భంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులు, వారి సహాయకులకు భోజనం వడ్డించి మైలారపు ప్రశాంత్‌కు ఘనంగా నివాళులర్పించారు. ఆయన సేవాభావం, స్నేహశీలతను స్మరించుకుంటూ సమాజ సేవ చేయడమే నిజమైన నివాళి అని స్నేహితులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిట్లుగు కార్తీక్, ఆగ సురేష్, కమటం భరత్, పారిపెల్లి రాజు,చిట్యాల అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమోద్ కుమార్ సేవలు అభినందనీయం

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** పెద్దపల్లి జిల్లా వైద్యాధికారిగా ప్రమోద్ కుమార్ అందించిన సేవలు అభినందనీయమని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి మనోజ్ గౌడ్ అన్నారు.ప్రమోద్ కుమార్ ఉద్యోగ విరమణ సందర్భంగా శుభాకాంక్షలు పెద్దపల్లి BC సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి మనోజ్ గౌడ్ శుభాకాంక్షలు తెలియజేశారు. డిఎంహెచ్వో గా ప్రమోద్ కుమార్ సేవలు చరిత్ర లో నిలిచిపోతాయని,జిల్లా వైద్య రంగానికి ఎనలేని సేవలు అందించిన ప్రమోద్ కుమార్ శేష,జీవితం ఆనందంగా,ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటున్నామని తాళ్లపల్లి మనోజ్ గౌడ్ తెలిపారు.వారి వెంట మాజీ మున్సిపల్ చైర్మన్ ఎలువక రాజయ్య,బీసీ సంఘం జిల్లా నాయకులు కోమటిపల్లి రాజేందర్,తదితరులు ఉన్నారు.

## మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ బాలురలో మిగులు సీట్ల కోసం దరఖాస్తుల ఆహ్వానం

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** 2026–27 విద్యా సంవత్సరానికి గాను రామగుండం మైనార్టీ రెసిడెన్షియల్ (బాలుర) పాఠశాలలో మిగులు సీట్ల కోసం విద్యార్థుల ప్రవేశాలు జరుగుతున్నాయని,5వ తరగతి నాన్‌మైనారిటీ కోటాలో ఎస్సీ 2 సీట్లు, ఎస్టీ 2 సీట్లు,ఓసీ 2 సీట్లు,అలాగే మైనారిటీ విద్యార్థులకు 5వ తరగతి నుండి 8వ తరగతి వరకు అన్ని తరగతుల్లో కూడా స్వల్ప సంఖ్య లో సీట్లు ఖాళీగా ఉన్నాయనీ, అర్హత కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వెంటనే ప్రవేశాల కోసం తేదీ : 6/7/2026 లోపు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ జి. శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూపాఠశాలలో నాణ్యమైన విద్య, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, ఉచిత వసతి, భోజనం, పాఠ్యపుస్తకాలు,యూనిఫారాలు, వైద్య సదుపాయం,డిజిటల్ బోధన మరియు విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అనుకూలమైన వాతావరణం కల్పించబడుతుందని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మరిన్ని వివరాలకు తనను సంప్రదించాలని కోరారు.

## ఉద్యోగ విరమణ పొందిన వ్యక్తిని సన్మానించిన గాండ్ల

**ప్రజాపక్షం/రామగిరి :** కమాన్‌పూర్ మండల కేంద్రానికి చెందిన ఇనుగంటి మోహన్ రావు పెద్దపల్లి జిల్లా మంథని ఆర్టీసీ బస్ డిపోలో ఫిట్టర్‌గా ఉద్యోగం చేస్తూ రిటైర్మెంట్ ఆయన సందర్భంగా కమాన్పూర్ మండల కేంద్రానికి చెందిన ఇనుగంటి మోహన్ రావు రామ్మోహన్ దంపతులను జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గాండ్ల మోహన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇనగంటి రామారావు, గడప కృష్ణమూర్తి ,పీట్ల గోపాల్ ఘనంగా మోహన్ దంపతులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు నగునూరి నరసయ్య, జంగపల్లి శ్రీనివాస్,మచ్చగిరి రాము ,వడ్ల కొండ తిరుపతి గౌడ్,కోలేటి శివ, జంగాపల్లి అజయ్ ,సతీష్,తదితరులు పాల్గొన్నారు.

## వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన సుల్తానాబాద్ పోలీసులు

**ప్రజా పక్షం/సుల్తానాబాద్ :** పోలీస్ అంటే ఒక అధికారిగా మాత్రమే కాకుండా ప్రజల ప్రాణానికి భద్రత కల్పించే సంరక్షకులుగా నిలుస్తున్నారు.సుల్తానాబాద్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పి.రంజిత్ రావు, సబ్ ఇన్స్పెక్టర్ చంద్రకుమార్,చట్ట విరుద్ధ కార్యక్రమాలకు చేపడుతున్న వారిపై ఉక్కు పాదం మోపడమే కాకుండా వారి వినూత్న ఆలోచనలతో ప్రజల భద్రతకు కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నారు.సుల్తానాబాద్ మండల పరిధిలోని ప్రధాన రహదారిపై తరచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు సుల్తానాబాద్ సబ్ ఇన్‌స్పెక్టర్ చంద్రకుమార్,సుల్తానాబాద్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పి. రంజిత్ రావు ఆధ్వర్యంలో వినూత్నంగా 3డి రేడియం పోలీస్ ఇన్నోవా వాహనాల నమూనాలను ఏర్పాటు చేశారు.ప్రమాదాలు ఎక్కువగా జరిగే నారాయణపూర్ క్రాస్ రోడ్డు వద్ద, ఎస్సారెస్పీ కెనాల్ కాట్నపల్లి వద్ద మరొకటి ఏర్పాటు చేశారు. ఈ 3డి రేడియం పోలీస్ వాహనాలను దూరం నుంచే గమనించిన వాహనదారులు అక్కడ పోలీసులు విధులు నిర్వహిస్తున్నారనే భావనతో వేగాన్ని తగ్గించి అప్రమత్తంగా ప్రయాణిస్తున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో రేడియం ప్రతిఫలనం వల్ల ఇవి స్పష్టంగా కనిపించడం వలన వాహనదారులు




మరింత జాగ్రత్తగా వాహనాలు నడుపుతున్నారు.ప్రజల ప్రాణాలను కాపాడే లక్ష్యంతో చేపట్టిన ఈ వినూత్న కార్యక్రమానికి స్థానిక ప్రజలు, వాహనదారులు,వ్యాపారులు విశేషంగా స్పందిస్తూ సుల్తానాబాద్ సబ్ ఇన్‌స్పెక్టర్ చంద్ర కుమార్ ను,సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పి. రంజిత్ రావు ను అభినందిస్తున్నారు.ఈ సందర్భంగా పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ, అతివేగం వద్దు – ప్రాణం ముద్దు అనే సందేశాన్ని గుర్తుంచుకుని ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని,మద్యం సేవించి వాహనాలు నడపరాదని, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ ఉపయోగించరాదని సూచించారు.ప్రజల భద్రత కోసం ఎలాంటి కార్యక్రమాలైనా చేపట్టడానికి సిద్ధంగా ఉన్నామని వారు తెలిపారు.

## మా గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి

**ప్రజాపక్షం/రామగిరి :** రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ పంచాయితీ పరిధిలో మేడిపల్లి శివారులోని రామగిరిఖిల్లా అభివృద్ధి కొరకు 200 ఎకరాల భూములు ఇండస్ట్రియల్ పార్కు కొరకు తీసుకుంటున్నారు. ఈ క్రమంలో మా గ్రామం అభివృద్ధిలో వెనుకబడి ఉంది. కావున దయచేసి గ్రామాభివృద్ధికి నిధులు కేటాయించాలని సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రాలు అందించారు. రామగిరి ఖిల్లా రహదారి అయిన రత్నాపూర్ మన్నాల వాడ వరకు సిమెంట్ రోడ్డు, డ్రైనేజీ నిర్మించాలని, రత్నాపూర్ లోని సంజీవన గర్ ఆర్అండ్ బి రోడ్డు నుంచి వాగుకట్ట మీద నుంచి తుల భూమయ్య పొలం మీదుగా రామగిరిఖిల్లాకు వెళ్లే రోడ్డు వరకు సిమెంట్ రోడ్డు, డ్రైనేజీ నిర్మించాలని, రత్నాపూర్ గ్రామంలోని కెక్కర్ల శివ ఇంటి ముందు నుండి(పల్లె వాడ) గూడ్ల రమేష్ ఇంటి వరకు సిమెంట్ రోడ్డు, డ్రైనేజీ నిర్మించాలని, రైతుల పొలాలకు వెళ్లే రహదారైన పల్లె మీద నుంచి శ్రీరాంసాగర్ కాలువ మీదుగా తెట్టెకుంట నుంచి ఆర్ఎస్సీ ఆఫ్ డి/83 ప్రధానకాలువ వరకు మట్టి రోడ్డు అధ్వాన్నంగా మారిందని, దీనిని కంకర రోడ్డు లేదా తారు రోడ్డు వేయాలనీ కోరారు.రాంనగర్ లో వాటర్ ట్యాంక్ ఎదురుగా ఉన్న లైన్ అధ్వాన్నంగా మారిందని, నూతన సిసి రోడ్డు నిర్మాణం చేయించగలరని, రత్నాపూర్



గ్రామ పంచాయితీ పరిధిలో మేడిపల్లి శివారులో ఇండస్ట్రియల్ పార్కు కొరకు 200 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకున్నారు. రత్నాపూర్ నుంచి రామగిరిఖిల్లా వరకు ప్రధాన రహదారిలో ఇరువైపుల మొక్కలు పెంచడానికి సింగరేణి యాజమాన్యం సూచనలు/ఆదేశాలు ఇవ్వగలరనీ మనవి. కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ(సిఎస్ఆర్) నిధులతో హరితహారంలో మొక్కలు పెంచడం, 3 సంవత్సరాలు మెయింటనెన్స్ చేయించగలరనీ కలెక్టర్ ను కోరడం జరిగింది. రత్నాపూర్ గ్రామ పంచాయితీ పరిధి పెద్దపల్లిమంథని ప్రధాన రహదారిలోని రత్నాపూర్‌నాగేపల్లి క్రాస్ రోడ్డు వరకు ఆర్అండ్బి శాఖ ఆధ్వర్యంలో డబుల్ రోడ్డు నిర్మాణం జరుగుతుందని, రత్నాపూర్ నుంచి నాగేపల్లి ఎక్స్ రోడ్డు వెళ్లే రహదారిలో ఒక వైపు సగం డ్రైనేజీ నిర్మాణం జరిగిందని, నాగేపల్లి నుంచి రత్నాపూర్ వైపు వెళ్లే రహదారిలో డ్రైనేజీ లేక మురిగి నీరుతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయని, కావున ఆర్అండ్ బి అధికారులను/కాంట్రాక్టర్ ను ఆదేశించి డ్రైనేజీ నిర్మాణం పూర్తి చేయించాలని కలెక్టర్ ను కోరారు. రామగిరి మండల సమైక్య భవనం కు 05.00 గుంటలు భూమి ఇవ్వగలమని,సింగరేణి ఆర్అండ్ఆర్ సైట్ లో ఈ భవనం నిర్మించాలని కోరారు.

## ఆయిల్‌పామ్ తోటల్లో అంతర పంటల సాగు చేపట్టాలి

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** పెద్దపల్లి జిల్లాలోని ఆయిల్ పామ్ రైతులు ఈ సంవత్సరం వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని పంటల వై విధ్యీకరణకు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా ఉద్యాన & పట్టు పరిశ్రమల అధికారి గడ్డం శ్యాం ప్రసాద్ సూచించారు. ఆయన మాట్లాడుతూ, వాతావరణ మార్పులు మరియు ఎల్‌నినో



పొందవచ్చని తెలిపారు. ఎంఐడిహెచ్ పథకం కింద కూరగాయల సాగుకు నాణ్యమైన మొక్కలను ఉచితంగా అందించడంతో పాటు మల్చింగ్ షీట్లపై సబ్సిడీ, అరటి, బొప్పాయి, పసుపు వంటి ఉద్యాన పంటల సాగుకు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు వివరించారు.అలాగే పథకం కింద ఆయిల్ పామ్ సాగు విస్తరణకు సబ్సిడీ, మొక్కల సరఫరా, నిర్వహణ సహాయం అందించబడుతోందన్నారు. ఆర్‌కెవివై–పిడిఎంసి

ప్రభావం కారణంగా ఈ ఖరీఫ్‌లో వర్షపాతం సాధారణ స్థాయికి తగ్గే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో రైతులు కేవలం వర్షాలపై ఆధారపడకుండా, ఆయిల్ పామ్ తోటల్లో అంతర పంటల సాగు ద్వారా అదనపు ఆదాయం పొందడంతో పాటు వ్యవసాయంలో ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చన్నారు. ఆయిల్‌పామ్ నాటిన తొలి మూడు సంవత్సరాల వరకు మొక్కల మధ్య ఖాళీ స్థలాన్ని సమర్థవంతంగా వినియోగించుకొని కూరగాయల పంటలు, బంతి, చామంతి వంటి పూల పంటలు, పసుపు, అరటి, బొప్పాయి, అల్లం వంటి ఉద్యాన పంటలను సాగు చేయడం ద్వారా రైతులు తక్కువ కాలంలోనే ఆదాయం

పథకం ద్వారా డ్రిప్ ఇరిగేషన్ ఏర్పాటుకు సబ్సిడీ కల్పించడం ద్వారా నీటిని 40–60 శాతం వరకు ఆదా చేయడంతో పాటు ఎరువుల వినియోగ సామర్థ్యం పెరిగి పంట దిగుబడులు మెరుగుపడతాయని తెలిపారు. అందువల్ల పెద్దపల్లి జిల్లాలోని రైతులందరూ ఉద్యాన శాఖ అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని పంటల వైవిధ్యీకరణను చేపట్టి తమ ఆదాయాన్ని పెంచుకోవాలని జిల్లా ఉద్యాన & పట్టు పరిశ్రమల అధికారి శ్రీ గడ్డం శ్యాం ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాల కోసం సమీప ఉద్యాన శాఖ కార్యాలయం లేదా మండల ఉద్యాన అధికారులను సంప్రదించాలని సూచించారు.

## అధికారికి ఆత్మీయ సన్మానం

**ప్రజాపక్షం/రామగిరి :** మంగళవారం జి.ఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో భాగంగా ఉద్యోగ విరమణ పొందిన ఓసిపి2 ఉపరితల గని మేనేజర్ కె.వెంకట రామారావు సురామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు, ఏరియాలోని వివిధ గనుల, విభాగాధిపతులతో కలిసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కె.వెంకట రామారావు సింగరేణి సంస్థలో 38 సంవత్సరాల పాటు వివిధ ఏరియాలలో, వివిధ గనులు, విభాగాలలో,వివిధ హోదాలలో విధేయతతో, అంకితభావంతో అందించిన సేవలు అందరికీ ఆదర్శమన్నారు.ఉద్యోగ విరమణ అనంతరం వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటుజిఎం యం. రామ్మోహన్, ఏరియా ఇంజినీర్లు ఎ.ఉదయభాస్కర్, వి.రూప్ సింగ్, ప్రాజెక్ట్ ఆఫీసర్ జె.రాజశేఖర్, విభాగాధిపతులు కాశీ విశ్వేశ్వరరావు, సి.జె.సురేఖ, రాజేంద్ర కుమార్, బి.సుదర్శనం, షబ్బీరుద్దీన్, ఆసిఫ్ యాసిన్, ప్రాజెక్ట్ ఇంజనీర్లు , ఇతర అధికారులు పాల్గొన్నారు.

## 3 నెలల ఉచిత శిక్షణ, ప్లేస్‌మెంట్

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** పెద్దపల్లి జిల్లాలో తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ ప్రాంతీయ కేంద్రం, పెద్దపల్లి ఆధ్వర్యంలో యువత ఉపాధి అవకాశాలను మెరుగుపరిచే లక్ష్యంతో 3 నెలల ఉచిత శిక్షణ ,ప్లేస్‌మెంట్ కార్యక్రమం నిర్వహించబడుతుందని జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం.రాజశేఖర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ, బి.టెక్, డిప్లొమా పూర్తి చేసిన, చదువుతున్న విద్యార్థులు ఈ శిక్షణలో పాల్గొనవచ్చని, శిక్షణలో భాగంగా ఎంఎస్ ఎక్సెల్, అడ్వాన్స్‌డ్ ఎక్సెల్, పవర్ బిఐ, బిజినెస్, పిపి టూల్స్ , సాఫ్ట్ స్కిల్స్ వంటి అంశాలలో అనుభవజ్ఞులైన శిక్షకుల ద్వారా శిక్షణ అందించబడుతుందని,శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన అభ్యర్థులకు సర్టిఫికెట్‌తో పాటు ఉద్యోగం అందించబడుతుందని, మొత్తం 100 సీట్లు మాత్రమే అందుబాటులో ఉన్నాయని, ఆసక్తి గల అభ్యర్థులు జూలై 11వ తేదీ లోపు పెద్దపల్లిలోని ప్రాంతీయ కేంద్రం కార్యాలయంలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని, ఈ శిక్షణ ఉచితంగా అందించబడుతుందని, కేవలం ఒక్కసారి మాత్రమే రూ. 600 రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాల్సి ఉంటుందని, ఇతర ఎలాంటి ఫీజులు లేవని, మరిన్ని వివరాలకు 9059506807 నంబర్‌ను సంప్రదించవచ్చు అని జిల్లా ఉపాధి కల్పనాధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## భాస్కర్ రావు సేవలు చిరస్మరణీయం

**ప్రజాపక్షం/పెద్దపల్లి :** సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ నాయకులు మాదిరెడ్డి భాస్కరరావు సేవలు చిరస్మరణీయం అని పలువురు కొనియాడారు. మంగళవారం గోదావరిఖనిలో భాస్కరరావు 35 వర్ధంతి సభను సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్,ఏఐటీయుసి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భాస్కరరావు కార్మిక హక్కులకోసం అనేక పోరాటాలు చేశారని,కమ్యూనిస్టు పార్టీ నిర్మాణంలో ఎంతో కృషి చేశారని అన్నారు.మొదట జిఎం ఆఫీసువద్దగల భాస్కర్ రావు విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇంకా ఈ కార్యక్రమంలో యూనియన్ ఉప ప్రధానకార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, కేంద్ర కార్యదర్శి కె.స్వామి, బ్రాంచి కార్యదర్శి రంగు శ్రీనివాస్,భాస్కర రావు కుమారుడు శేషు కుమార్, నాయకులు సంకె అశోక్,మాదన మహేష్, పార్టీ నాయకులు గోసిక మోహన్,కన్నం లక్ష్మి నారాయణ,కనకరాజు,సూర్య, పార్టీ ప్రజా సంఘాల నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**ప్రజాపక్షం/ముత్తారం :** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని,అందుకోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించాలని ముత్తారం సింగిల్ విండో చైర్మన్ అల్లాడి యాదగిరి రావు పిలుపునిచ్చారు. పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయ ఆవరణంలో మంగళవారం మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు.సింగిల్ విండో చైర్మన్ అల్లాడి యాదగిరి రావు,సింగిల్ విండో డైరెక్టర్లు,సీఈఓ దాసరి ప్రసాద్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం విజయవంతంగా జరిగింది.ఈసందర్భంగా చైర్మన్ అల్లాడి యాదగిరి రావు మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవడానికి వృక్ష సంపద ఎంతో అవసరమన్నారు.కేవలం మొక్కలు నాటడమే కాకుండా,అవి వృక్షాలుగా మారే వరకు నీరు పోసి సంరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. సహకార సంఘం పరిధిలోని రైతులు,ప్రజలు తమ ఇళ్ల పరిసరాలలో,చేలగట్లపై మొక్కలు నాటాలని కోరారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్లు,సంఘం సీఈఓ దాసరి ప్రసాద్ గౌడ్,సిబ్బంది.స్థానిక నాయకులు పాల్గొని మొక్కలు నాటారు.

# మొక్కలు నాటిన సొసైటీ చైర్మన్

ప్రజాపక్షం/నిజాంసాగర్‌: నిజాంసాగర్ మండలంలోని అచ్చంపేట్ ప్రాథమిక వ్యవసాయ సహకారసంఘం పరిధిలోని మాగి గ్రామ శివారులో ఫంక్షన్‌హాల్ వద్ద సొసైటీ చైర్మెన్ కె.నరసింహారెడ్డి మొక్కలు నాటారు. సొసైటీ వారోత్సవాలను పురస్కరించుకుని మొక్కలు నాటడం జరుగుతుందని, పర్యావరణ పరిరక్షణలో ప్రజలు, రైతులు ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మెన్ జి.శ్రీనివాస్, డైరెక్టర్లు విఠల్‌గౌడ్, సాయిలు, సొసైటీ సీఈఓ సిబ్బంది తదితరులు పాల్గొని మొక్కలు నాటారు.

# రిటైర్డ్ అధికారులను సన్మానించిన ఎమ్మెల్యే

ప్రజాపక్షం/పిట్లం: జుక్కల్ నియోజకవర్గం లోని పిట్లం మండలానికి చెందిన ఉపాధ్యాయులు లక్ష్మణ్, మద్నూర్ ఎంపిడీఓ పరుచూరి రాణి సురేష్ పదవీ విరమణ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు పదవీ విరమణ పొందిన అధికారులను శాలువాలు కప్పి పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజానికి, ప్రభుత్వానికి విధి నిర్వహణలో నిరుపమానమైన సేవలు అందించిన మీ కృషి అభినందనీయమని, మీ శేష జీవితం ఆయురారోగ్యాలతో, ప్రశాంతంగా గడవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# సిఎం సహాయనిధి చెక్కు అందజేత

ప్రజాపక్షం/పిట్లం: పిట్లం మండలకేంద్రానికి చెందిన అఖిల్‌కు జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు మంగళవారం మార్కెట్ కమిటీ కార్యాలయం ఆవరణలో సీఎం సహాయనిధి చెక్కును అందజేశారు.డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్, పిట్లం సర్పంచు కుమ్మరి చంద్రశేఖర్, ఉపసర్పంచు అవేజ్ బేగ్, సొసైటీ చైర్మెన్ శపథంరెడ్డి, ఏఎంసీ చైర్మెన్ మనోజ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రవి, సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి, అడ్వకేట్ రాంరెడ్డి, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇంరోజ్, అశోక్, మొయిన్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఖాళీగా ఉన్న సీట్ల.. కోసం స్పాట్ అడ్మిషన్లు

ప్రజాపక్షం/నిజామాబాద్ రూరల్ : తెలంగాణ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కళాశాలలో 202627 విద్యా సంవత్సరానికి సంబంధించిన 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు మిగిలి ఉన్న సీట్ల భర్తీ కోసం స్పాట్ అడ్మిషన్ కౌన్సిలింగ్ నిర్వహించబడుతుందని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ పడిగెల దశరథ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 6, 7 లలో అర్హులైన విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిసి అవసరమైన ధ్రువపత్రాలతో హాజరై స్పాట్ అడ్మిషన్లు పొందవచ్చన్నారు. అర్హులైన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# నూతన పోచమ్మ ఆలయ విగ్రహ ప్రతిష్ఠాపన



ప్రజాపక్షం/ నేరడిగొండ: నేరడిగొండ మండలంలోని రోడ్డు లఖంపూర్ గ్రామంలో నూతన పోచమ్మ ఆలయ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని మంగళవారం గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ముఖ్య అతిథిగా హాజరై, అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయం వద్ద గ్రామస్తులతో కలిసి సాంప్రదాయ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సేడమకి సుజాత గంగాధర్, ఉప సర్పంచ్ రేంగే సిద్దేశ్వర్, శివారెడ్డి, మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, పండరీ, నేరడిగొండ సర్పంచ్ రవీందర్ రెడ్డి, పవర్ సంతోష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎంపిడిఒకు సన్మానం

నేరడిగొండ మండల ఎంపీడీఓ సుముఖం శేఖర్ మంగళవారం పదవీ విరమణ పొందుతున్న సందర్భంగా మండల సిబ్బంది ఆధ్వర్యంలో సూర్య గార్డెన్‌లో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరై, పదవీ విరమణ పొందుతున్న ఎంపీడీఓ కుటుంబ సభ్యులను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎంపీడీఓగా తన తుది సర్వీసు వరకు మండల అభివృద్ధికి శేఖర్ ఎంతో కృషి చేశారన్నారు. ఇప్పటివరకు మండల ప్రజలకు తన శాయశక్తులా తోడ్పాటు అందించారని, ఆయన సేవలు ప్రజల మదిలో పదిలంగా ఉంటాయని కొనియాడారు. ఇక నుండి తన శేష జీవితాన్ని కుటుంబానికి కేటాయించి సంతోషంగా గడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నీలిమ రవీందర్, శివారెడ్డి, మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, పండరీ, నానక్ సింగ్, మండల సర్పంచులు, ఉపసర్పంచులు, పంచాయతీ సెక్రటరీలు, మండల ఉపాధి హామీ సిబ్బంది, సామాజిక కార్యకర్త సాబ్లే సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



## సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

నేరడిగొండ మండలంలోని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ నివాసంలో మంగళవారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. లబ్ధిదారులు సాబ్లే కృష్ణబాయికి రూ.16500, జాదవ్ ఆనంద్‌రావుకు రూ. 14000, జాదవ్ సునీతబాయికి రూ.8500, రాథోడ్ విజయ్‌కు రూ. 60000 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే అనిల్ జాదవ్ చేతుల మీదుగా అందజేశారు. ఆపద కాలంలో పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతోగానో భరోసానిస్తుందని ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జాదవ్ మహేందర్, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# ధాతృత్వమే మానవత్వానికి శాశ్వత చిరునామా

ప్రజాపక్షం/నిజామాబాద్ : ధాతృత్వమే మానవత్వానికి శాశ్వత చిరునామా అని, సేవే మనిషిని మహోన్నతుడిగా నిలబెడుతుందని సమాజ సేవకులు మూత గంగాకిషన్ అన్నారు. మంగళవారం ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో యువీ కాలేజీ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్‌లో నిర్వహించిన సేవా కార్యక్రమానికి ప్రముఖ సమాజ సేవకులు మూత గంగాకిషన్ ముఖ్యఅతిథిగా హాజరై సంస్థకు ఆర్థిక సహాకారాన్నందజేసి మాట్లాడారు. 'సంపదకు అసలైన గౌరవం, అది మానవత్వాన్ని నిలబెట్టినప్పుడే లభిస్తుందని, నిస్వార్థంగా సేవ చేస్తున్న ఇందూరు యువత స్వచ్ఛం సేవా సంస్థకి చేయూతనివ్వటం ధాతృత్వం మాత్రమే కాదు, సమాజం పట్ల మన బాధ్యత ఇందూరు యువత చేస్తున్న సేవలు కేవలం కార్యక్రమాలు కావు అవి మానవత్వాన్ని సజీవంగా ఉంచే ఉద్యమమన్నారు. అనంతరం యువీ ఫౌండేషన్ ఫౌండర్ దొడ్డి సుజన్‌కుమార్ మాట్లాడుతూ సేవ చేసే చేతులను బలపర్చటమంటే సమాజ భవిష్యత్తును బలపర్చటమే. ఇలాంటి సేవా ప్రస్థానాలను ప్రతిఒక్కరూ భాగస్వాములు కావలన్నారు. అలాగూ ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు మద్దుకూరి సాయిబాబు మాట్లాడుతూ 'సేవ మా అభిరుచి కాదు.. మా ఆత్మసాక్షి.. అనాథకు చివరి గౌరవం దక్కే వరకు ఆకలికి అన్నం చేరే వరకు, ఆపదలో ఉన్న మనిషికి భరోసా లభించే వరకు మా ప్రయాణం ఆగదన్నారు. 'సేవ ఒక వ్యక్తిని గొప్పవాడిని చేస్తుంది.. ధాతృత్వం ఒక సమాజాన్ని గొప్పదాన్ని చేస్తుంది. సేవకు తోడుగా నిలిచే ప్రతి చేయి, మానవత్వానికి శాశ్వతమైన బలస్తంభమన్నారు. అనంతరం మూత గంగాకిషన్‌ను ఇందూరు యువత కార్యవర్గం ఘనంగా సన్మానించారు. ఆ తర్వాత ఇందూరు యువత కార్యాలయాన్ని సందర్శించారు. కార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి వాల బాలకిషన్, కార్యదర్శి రాచర్ల రాజేష్‌శర్మ, మద్ది గంగాధర్, సుజాతరెడ్డి, దారం గంగాధర్, కొండా నాగేందర్, బోధ హన్మాండ్లు, దర్శనం రాజు, యువి కాలేజీ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ విద్యార్థులు, స్టాఫ్ పాల్గొన్నారు.



# తెలంగాణ ఉద్యమకారుల సంఘం ఇన్‌చార్జిగా పస్క నర్సయ్య నియామకం

ప్రజాపక్షం/ఆర్మూర్ : తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు యొండల ప్రదీప్ చేతుల మీదుగా మాజీ ఎంపీపీ, టీయు జెఏసి చైర్మన్ పస్క నర్సయ్యను నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల ఇన్‌చార్జిగా నియమిస్తూ నియామక పత్రాన్ని మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం బలోపేతానికి, ఉద్యమకారుల సంక్షేమానికి కృషి చేయాలని రాష్ట్ర అధ్యక్షులు సూచించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, సల్ల ప్రవీన్ పాల్గొని పస్క నర్సయ్యకు అభినందనలు తెలిపారు. జిల్లాల్లో సంఘాన్ని మరింత బలోపేతం చేసి ఉద్యమకారుల సమస్యల పరిష్కారానికి సమిష్టిగా పని చేస్తామన్నారు.

# మహిళలు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

## అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్

ప్రజాపక్షం/నిజామాబాద్ అర్బన్ : మహిళలు వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని, స్వయం ఉపాధి పొందాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. మంగళవారం స్థానిక న్యాక్ భవనంలో మైనార్టీస్ వెల్ఫేర్ డిపార్టుమెంట్ ఆధ్వర్యంలో కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, మైనార్టీ శాఖ ప్రత్యేకంగా శిక్షణ అందించి కుట్టు మిషన్లు అందించడం అభినందనీయమన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా కుట్టు మిషన్లకు సంబంధించి పిఎం విశ్వకర్మ పథకం అందుబాటులోకి తీసుకువచ్చిందని గుర్తుచేశారు. ప్రస్తుతం మైనార్టీ వెల్ఫేర్ ఆధ్వర్యంలో 500 కుట్టు మిషన్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ,ప్రవీణ్, పవన్ పాల్గొన్నారు.

# మధుర లబానా కమ్యూనిటీ బిల్డింగ్ సమస్యను పరిష్కరించండి



ప్రజాపక్షం/నేరడిగొండ: ఆదిలాబాద్ జిల్లాలోని మధుర లబానా బంజారా వెల్ఫేర్ సొసైటీ కమ్యూనిటీ బిల్డింగ్ నిర్మాణానికై గతంలో కేటాయించిన భూమిలో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నరేష్ జాదవ్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ రాజార్షి షాకు మంగళవారం వినతి పత్రం సమర్పించారు. మధుర లబానా జిల్లా కార్యవర్గ సభ్యులతో కలిసి జిల్లా కేంద్రంలో కలెక్టర్‌ను కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లబానా కమ్యూనిటీ బిల్డింగ్ నిర్మాణ సమస్యను పరిశీలించి, త్వరలోనే పరిష్కరిస్తామని జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సాబ్లే అమర్‌సింగ్, ఆజాద్ కేవల్ సింగ్, కమిటీ సభ్యులు సర్దార్ సింగ్ సోపాడే, సూరత్ సింగ్, ఉషార్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎడ్యూగల్ఫ్ గ్లోబల్ అవార్డ్స్‌లో మెరిసిన ప్రతిభ తక్కడపల్లి

ప్రజాపక్షం/పిట్లం: దుబాయిలో జరిగిన ఎడ్యూ గల్ఫ్ గ్లోబల్ అవార్డ్స్ లో పిట్లంకు చెందిన ప్రతిభ తక్కడపల్లి మెరిశారు. గ్లోబల్ స్పోర్ట్స్ ఎక్సలెన్సీ మరియు గ్లోబల్ ఇన్‌స్పైరింగ్ ఉమెన్ కేటగిరిలో రతిభ తక్కడపల్లి గ్లోబల్ అవార్డును పొందిన మొదటి భారతీయురాలు కావడం గమనార్హం. ప్రతిభ తక్కడపల్లితో పాటు పోర్చుగల్ వరల్డ్ రికార్డు హోల్డర్ ఈ అవార్డును పొందారు. అత్యాధికంగా పతకాలు సాధించడం, అనేక జాతీయ అవార్డులతో పాటు కనీసం గ్రౌండ్ కూడా లేని గ్రామం నుండి వచ్చి ప్రభుత్వం నుండి ఏ విధమైన ప్రోత్సాహం లేకున్నా స్వయంకృషితో వరల్డ్ రికార్డు హోల్డర్, వరల్డ్ చాంపియన్‌గా ఎదగడం పట్ల ఆమె తల్లితండ్రులు శ్యామల నర్సింగరావు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇలాగే ప్రపంచ స్థాయిలో భారతదేశ కీర్తిని నిలబెట్టాలని ఆశీర్వదించిన వారందరికి ప్రతిభ తక్కడపల్లి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# విద్యార్థుల భవిష్యత్తుకు పెట్టుబడి విద్య

## కళాశాల అధ్యాపకబృందానికి అభినందనలు

ప్రజాపక్షం/నిజాంసాగర్‌: నిజాంసాగర్ మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు డీసీసీ చైర్మెన్ ఏలే మల్లికార్జున్ చేతుల మీదుగా పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డీసీసీ చైర్మెన్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలతో చదువులో రాణించాలని ఆకాంక్షించారు. పుస్తకాలు విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది అన్నారు. ప్రతీ ఒక్కరు కష్టపడి చదివాలని సూచించారు. ఈ విద్యా సంవత్సరానికి సంబందించి ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ఫలితాల్లో కామారెడ్డి జిల్లాలో ప్రథమ స్థానం సాధించిన నిజాంసాగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ , అధ్యాపక బృందాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వ విద్యా సంస్థలు కూడా అత్యుత్తమ ఫలితాలు సాధించగలవని నిజాంసాగర్ కళాశాల నిరూపించిందని కొనియాడారు.మండల అధ్యక్షుడు, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# డ్యామ్‌కట్టను సుందరీకరించాలని సుడా చైర్మన్‌ను కోరిన వాకర్స్

ప్రజాపక్షం / కరీంనగర్ టౌన్ : డ్యామ్ కట్టపై చెట్లు, ముళ్ల పొదలు విరివిగా పెరగడం వల్ల వాకర్స్‌కు ఇబ్బందులు కలుగుతున్నాయని వెంటనే డ్యామ్‌కట్టను సుందరీకరించాలని సుడా చైర్మన్ కోమటి రెడ్డి నరేందర్ రెడ్డిని వాకర్స్ కోరారు. నిత్యం వాకింగ్ వస్తున్న సందర్భంలో పాములు,క్రిమికీటకాలు వస్తున్నాయని వారు వాపోయారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ రెండు సంవత్సరాల క్రితం ఇదేవిధంగా ఉంటే డ్యామ్‌కట్ట మొత్తం చెట్లు, ముళ్ల పొదలు దగ్గరుండి తొలగింపజేశానని త్వరలో మళ్లీ చర్యలు తీసుకొని డ్యామ్‌కట్టను సుందరీకరిస్తామని హామీ ఇచ్చారు.

# 108 అంబులెన్స్‌లోనే సురక్షిత ప్రసవం



ప్రజాపక్షం / జైనూర్‌: ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో పురిటి నొప్పులు తీవ్రం కావడంతో గర్భిణికి 108 అంబులెన్స్‌లోనే సిబ్బంది సురక్షితంగా ప్రసవం నిర్వహించారు. కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలంలోని చింతకర్ర గ్రామానికి చెందిన గర్భిణి పూర్కా అనసూయకు మంగళవారం పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108కు సమాచారం అందించారు. వెంటనే స్పందించిన ఈఎంటి రవి, పైలెట్ కలిసి ఆమెను కేరమెరి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడి వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం ఆదిలాబాద్ రిమ్స్‌కు తీసుకెళ్తుండగా నొప్పులు ఎక్కువయ్యాయి. దీంతో ఈఎంటి రవి సమయస్ఫూర్తితో వ్యవహరించి అంబులెన్స్‌లోనే ప్రసవం చేయడంతో ఆమె పండంటి ఆడ శిశువుకు జన్మనిచ్చింది. అనంతరం తల్లి, నవజాత శిశువును ఆదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రికి తరలించి వైద్యుల పర్యవేక్షణలో చేర్పించారు. ప్రస్తుతం తల్లి, శిశువు ఇద్దరూ క్షేమంగా ఉన్నట్లు ఈఎంటి రవి తెలిపారు. అత్యవసర సమయంలో చాకచక్యంగా వ్యవహరించి ప్రాణాలు కాపాడిన 108 ఈఎంటి రవి, అంబులెన్స్ పైలెట్ సేవలను గర్భిణి కుటుంబ సభ్యులు అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

# ఇన్‌చార్జి కార్యదర్శి రామకృష్ణకు ఘన వీడ్కోలు

ప్రజాపక్షం / జన్నారం: జన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఇన్‌చార్జి కార్యదర్శి పి.రామకృష్ణ పదవీ విరమణ సందర్భంగా స్థానిక రైతు వేదికలో మంగళవారం ఘన వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా మార్కెటింగ్ అధికారి షాబుద్దీన్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పి.రామకృష్ణ తన సుదీర్ఘ పదవీకాలంలో రైతులకు అందించిన సేవలను కొనియాడారు. విధుల్లో ఆయన ప్రదర్శించిన నిజాయితీ, అంకితభావం అందరికీ ఆదర్శనీయమని, తన విధి నిర్వహణ ద్వారా మార్కెట్ కమిటీలో మంచి గుర్తింపు పొందారని ప్రశంసించారు. అనంతరం పి.రామకృష్ణను పూలమాలలు వేసి, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు ఆయనకు పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేస్తూ, విశ్రాంత జీవితం ఆనందంగా, ఆరోగ్యంగా సాగాలని ఆకాంక్షించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, ఫసిహుల్లా, పొనకల్ సింగిల్ విండో చైర్మన్ అల్లం రవి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నందు నాయక్, మార్కెట్ కమిటీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



# అక్రమ మద్యం తయారీదారులపై కఠిన చర్యలు తప్పవు

వాంకిడి సిఐ వేణుగోపాల్



ప్రజాపక్షం /కేరమెరి: అక్రమ మద్యం తయారీ, నిల్వలపై ఎలాంటి రాజీ ఉండదని, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వాంకిడి సిఐ వేణుగోపాల్ తెలిపారు. మంగళవారం కేరమెరి మండలంలోని అంతాపూర్ గ్రామంలో కేరమెరి ఎస్ఐ సుధాకర్, పోలీసు సిబ్బందితో కలిసి కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ వేణుగోపాల్ మాట్లాడుతూ గ్రామంలో తనిఖీలు నిర్వహించి సరైన పత్రాలు లేని అక్రమ మద్యం నిల్వలను గుర్తించామని తెలిపారు. తనిఖీల్లో అక్రమంగా నిల్వ ఉంచిన 10 లీటర్ల గుడుంబాతో పాటు 90 మి.లీ. సామర్థ్యం గల 29 దేశీ మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. అలాగే గుడుంబా తయారీకి సిద్ధంగా ఉంచిన 50 లీటర్ల బెల్లం పాకం (జగ్గరీ వాష్)ను ధ్వంసం చేసినట్లు పేర్కొన్నారు. గ్రామస్తులతో నిర్వహించిన అవగాహన సమావేశంలో రహదారి భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. నకిలీ విత్తనాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో డయల్100కు సమాచారం అందించాలని అవగాహన కల్పించారు. అక్రమ మద్యం నిల్వ, తయారీకి సంబంధించి కేసులు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్ఐ సుధాకర్ తెలిపారు. ఈ తనిఖీల్లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన తహసీల్దార్ కార్యాలయ భవన మంజూరు హర్షణీయం



ప్రజాపక్షం / జైనూర్ : కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా లింగాపూర్ మండలానికి రూ.2.50 కోట్ల వ్యయంతో నూతన తహశీల్దార్ కార్యాలయ భవనం మంజూరు కావడం పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి జాధవ్ లోకేందర్, మండల నాయకుడు ఆత్రం అనిల్ కుమార్ మాట్లాడారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఆధునిక వసతులతో కూడిన భవనాన్ని మంజూరు చేయడం అభినందనీయమన్నారు. ఈ నూతన భవన నిర్మాణంతో మండల ప్రజలకు మెరుగైన రెవెన్యూ సేవలు అందుబాటులోకి వస్తాయని, అధికారులు మరింత సమర్థవంతంగా విధులు నిర్వహించేందుకు వీలవుతుందని పేర్కొన్నారు. భవన మంజూరుకు ప్రత్యేక చొరవ తీసుకున్న జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావుకు, ఆసిఫాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కుకు, రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. భవన నిర్మాణ పనులను త్వరితగతిన ప్రారంభించి, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# సెంట్రలైజ్డ్ కిచెన్ విధానం రద్దు చేయాలి

ఏఐటీయుసి జగిత్యాల జిల్లా ఇంచార్జ్ వెన్న మహేష్

ప్రజాపక్షం/జగిత్యాల : సెంట్రలైజ్డ్ కిచెన్ విధానం రద్దు చేయాలని ప్రభుత్వాన్ని ఏఐటీయుసి జగిత్యాల జిల్లా ఇంచార్జి వెన్న మహేష్ డిమాండ్ చేశారు.. పెండింగ్ బిల్లులు, వేతనాలు వెంటనే చెల్లించాలని కోరుతూ తెలంగాణా మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టరేట్ ఎదుట నిరసన కార్యక్రమాన్ని నిర్వహించి విద్యాశాఖ అధికారులకు వినతి పత్రం అందజేశారు.అనంతరం మహేష్, నాయకురాళ్ళు మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం విద్యార్థులకు అందించే అల్పాహారం మధ్యాహ్న భోజన పథకం కార్మికులకే అప్పగించాలన్నారు.సెంట్రలైజ్డ్ కిచెన్ విధానం పేరుతో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రైవేట్ సంస్థలకు అప్పగించవద్దన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత వంట కార్మికులకు రూ.10వేలు ఇస్తామన్న హామీని వెంటనే అమలు చేయాలన్నారు.కోడిగుడ్లను, గ్యాస్, నిత్యావసర వస్తువులను ప్రభుత్వమే సరఫరా చేయాలని కోరారు.వంట కార్మికులకు ప్రభుత్వ గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు.గతంలో అల్పాహారం చేసిన బిల్లులు, పారితోషిక బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు.వంట కార్మికులకు ప్రమాద బీమా పథకం అమలు చేసి,ప్రతి విద్యార్థికి మెస్ చార్జీ రూ.25/లు చెల్లించాలన్నారు. గుగ్గిళ్ళ శారద,భాగ్య, సరస్వతి,శారద,సులోచన,రుద్ర,సుజాత,సత్యవ్వ,లక్ష్మీ ,తదితరులు ఉన్నారు.



# వేధింపులను సహించకుండా షీ టీమ్‌ను ఆశ్రయించాలి

మంచిర్యాల డిసిపి ఎ.భాస్కర్

ప్రజాపక్షం / మంచిర్యాల: మహిళలు, బాలికలు తమపై జరిగే ఎలాంటి వేధింపులనైనా సహించకుండా వెంటనే షీ టీమ్‌ను ఆశ్రయించాలని మంచిర్యాల డిసిపి ఎ.భాస్కర్ సూచించారు. మంచిర్యాల సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలలో షీ టీమ్ ఎస్ఐ ఉషారాణి ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిసిపి ఎ.భాస్కర్, ఏసిపి ఆర్.ప్రకాష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ, మహిళలు, విద్యార్థినుల భద్రత, గౌరవాన్ని పరిరక్షించడమే షీ టీమ్ ప్రధాన లక్ష్యమన్నారు. పోలీస్ స్టేషన్‌కు రావడానికి భయపడాల్సిన అవసరం లేదని, ఫిర్యాదు చేసిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు. సామాజిక మాధ్యమాలు, ఫోన్ కాల్స్ లేదా ప్రయాణ సమయాల్లో ఎలాంటి వేధింపులు ఎదురైనా మౌనంగా ఉండవద్దన్నారు. విద్యార్థినులు జీవితంలో సరైన నిర్ణయాలు తీసుకోవడానికి, ఇష్టం లేని విషయాలపై ధైర్యంగా నో చెప్పడం అలవాటు చేసుకోవాలని హితవు పలికారు. ఇతరులను చూసి కాకుండా, తమ సొంత ప్రతిభ, ఆసక్తులకు అనుగుణంగా చదువు, వృత్తులలో ముందుకు సాగాలన్నారు. జీవితంలోని సమస్యలను గణిత సమస్యలా ప్రశాంతంగా విశ్లేషించి, సరైన ప్రణాళికతో ఎదుర్కొంటే ఏ సవాలునైనా అధిగమించవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, షీ టీమ్ ఇన్‌చార్జి ఎస్ఐ ఉషారాణి, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ అనూష, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.



# మొక్కలు నాటిన చైర్మన్ బద్దం అశోక్ రెడ్డి



ప్రజాపక్షం/మోర్తాడ్: నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలో సహకార వారోత్సవాలు 2026సందర్భంగా మంగళవారం రోజు మోర్తాడ్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో సహకార సంఘం అధ్యక్షుడు బద్దం అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో సహకార సంఘం ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. అలాగే సంగం ఆవరణలోని ఖాళీ స్థలంలో సంఘ సభ్యులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం డైరెక్టర్లు భూమన్న, భూతిపురం మహిపాల్, సంఘ కార్యదర్శి కాశీరాం, సంఘ సిబ్బంది, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ నూతన కార్యవర్గం ఎన్నిక



ప్రజాపక్షం/కమ్మర్‌పల్లి : లయన్స్ క్లబ్ ఆఫ్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు తాజా మాజీ అధ్యక్షులు లుక్కా గంగాధర్ తెలిపారు. మంగళవారం రోజు కమ్మర్‌పల్లి లయన్స్ నూతన అధ్యక్షునిగా తెడ్డు రమేష్, ప్రధాన కార్యదర్శిగా ఎండి అహ్మద్, కోశాధికారిగా సుంకరి విజయ్‌కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు తెడ్డు రమేష్ మాట్లాడుతూ రనూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టి సమాజాభివృద్ధికి లయన్స్ క్లబ్ ద్వారా విశేషంగా కృషి చేస్తామని తెలిపారు. పలువురుసభ్యులు కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ తాజా మాజీ ప్రధాన కార్యదర్శి రేవంతి గంగాధర్, సభ్యులు చింత ప్రదీప్, సూరంగి చంద్రశేఖర్, పడిగెల ప్రవీన్, లింగారెడ్డి, రవీందర్ పవన్ పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉచితంగా స్కూల్ బ్యాగుల పంపిణీ

ప్రజాపక్షం / జన్నారం: జన్నారం మండలంలోని చింతలపల్లె గ్రామంలో గల ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పిసిఆర్ (పూర్ణచంద్రరావు) ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం స్కూల్ బ్యాగులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకులు ముడుగు ప్రవీణ్ మాట్లాడుతూ, సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా చింతలపల్లె ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 18 మంది విద్యార్థులకు ఫౌండేషన్ ద్వారా బ్యాగులను అందజేశామని తెలిపారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరవుతూ చక్కగా చదువుకోవాలనే ఉద్దేశంతోనే ఈ సహాయాన్ని అందించినట్లు పేర్కొన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో చింతలపల్లె సర్పంచ్ పంజాల సురేష్, ఫౌండేషన్ సభ్యులు నోముల రాజ్, కానగంటి దేవయ్య, యూసుఫ్ బాబా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, ఉపాధ్యాయులు సుబ్బారావు పాల్గొన్నారు.

# ఓపెన్ టెన్త్, ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాపక్షం / కౌటాల: తెలంగాణ సార్వత్రిక విద్యాపీఠం (టాస్) ఆధ్వర్యంలో ఓపెన్ పదో తరగతి, ఓపెన్ ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కౌటాల మండల ఏఐ కోఆర్డినేటర్, మండల విద్యాశాఖ అధికారి (ఎంఇఓ) జి.నానాజీ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 30 నుంచి ఆగస్టు 29 వరకు ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఆసక్తి గల విద్యార్థులు అవసరమైన ధ్రువపత్రాలతో కౌటాల జూనియర్ కళాశాలలో సంప్రదించి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు గుండాయిపేట జిల్లా పరిషత్ హైస్కూల్ ఏఐ కోఆర్డినేటర్ లేదా కౌటాల మండల విద్యాశాఖ అధికారులను సంప్రదించాలని కోరారు.

## న్యూ లోలం గ్రామ పంచాయతీని తనిఖీ చేసిన ఎంపీఓ



**ప్రజాపక్షం / దిలావర్‌పూర్ :** దిలావర్‌పూర్ మండలంలోని న్యూ లోలం గ్రామ పంచాయతీని మండల పరిషత్ అధికారి ఎం.పీ.ఓ. గోవర్ధన్ సందర్శించి, పలు అభివృద్ధి పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ పర్యటనలో భాగంగా గ్రామ పంచాయతీకి సంబంధించిన రికార్డులను ఆయన నిశితంగా పరిశీలించారు. అనంతరం గ్రామంలోని నర్సరీ సైట్, సెగ్రిగేషన్ షెడ్ (చెత్త వేరుచేసే కేంద్రం) పల్లె ప్రకృతి వనం (పిపివి) మరియు గ్రామ వీధుల్లో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను ఆయన స్వయంగా పరిశీలించారు. ప్రస్తుతం కొనసాగుతున్న పనుల పురోగతిని సమీక్షించిన ఆయన, పనుల్లో వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎంపీఓ గోవర్ధన్ మాట్లాడుతూ, గ్రామంలో పారిశుద్ధ్యాన్ని మరింత మెరుగుపర్చాలని, వీధులను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు. రికార్డుల నిర్వహణలో ఏలాంటి లోపాలు లేకుండా పక్కాగా నివేదికలు సిద్ధం చేయాలని సూచించారు. నర్సరీలో మొక్కల సంరక్షణకు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని స్థానిక సిబ్బందికి పలు విలువైన సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి అరుణ, వార్డు సభ్యులు సిబ్బంది పాల్గొన్నారు.

## రైతాంగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

### అదనపు కలెక్టర్‌కు ఎఐయుకెఎస్ వినతి

**ప్రజాపక్షం / నిర్మల్ కలెక్టరేట్ :** తెలంగాణ రాష్ట్రంలోని రైతాంగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తే అఖిల భారత ఐక్యరైతు సంఘం (AIUKS) ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లా అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ గారికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏ.ఐ.యూ.కే.ఎస్. జిల్లా అధ్యక్షులు నందిరామయ్య మాట్లాడుతూ, వానాకాలం సీజన్ ప్రారంభమైనందున రైతులకు నాణ్యమైన విత్తనాలు ఎరువులను సకాలంలో సరఫరా చేయాలన్నారు. రామగుండం ఎరువుల కర్మాగారంలో ఉత్పత్తి అయ్యే ఎరువులను మొదట మన రాష్ట్ర రైతులకే కేటాయించాలని, ఇబ్బందికరంగా మారిన యూరియా యాప్ బుకింగ్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారుకౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న రైతు భరోసా నిధులను తక్షణమే విడుదల చేయాలని కోరారు. ప్రభుత్వం విధించిన సన్న రకాల నిబంధనను పక్కన పెట్టి రైతులు పండించిన ఏ రకమైన ధాన్యాన్నైనా కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన ఎన్నికల హామీ ప్రకారం సాగులో ఉన్న ప్రతీ రైతుకు పోడు భూముల పట్టాలు ఇవ్వాలని, ఫారెస్ట్ అధికారుల వేధింపులను అరికట్టాలని మరియు సాదా బైనామా భూములకు వెంటనే పాస్ పుస్తకాలు జారీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి.మహేందర్, మచ్చ శ్రీనిఆస్, మనోహర్, అనోక్, సత్యనారాయణ, పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి

### జిల్లా అదనపు కలెక్టర్ పి.చంద్రయ్య



**ప్రజాపక్షం / మందమర్రి:** మున్సిపల్ పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ పి.చంద్రయ్య ఆదేశించారు. మందమర్రి మున్సిపల్ పరిధిలోని చత్లపూర్ గ్రామంలో గల డంపింగ్ యార్డును మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగుతో కలిసి మంగళవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా డంపింగ్ యార్డ్, ఘన వ్యర్థాల నిర్వహణ విధానాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతిరోజు తడి, పొడి చెత్తను ఇంటింటి నుండి తప్పనిసరిగా సేకరించి డంపింగ్ యార్డుకు తరలించాలని, వ్యర్థాల నిర్వహణలో మెరుగైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. తర్వాత మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించి ఇటీవల అకౌంట్స్ విభాగంలో పొంగిన ప్రాంతాన్ని పరిశీలించారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని, కార్యాలయ భద్రత, నిర్వహణపై ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. కార్యాలయ ఆవరణలోని మీసేవ కేంద్రాన్ని సందర్శించి, సేవలు పొందుతున్న ప్రజలతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వివిధ ప్రభుత్వ సేవల నిమిత్తం మీ సేవా కేంద్రానికి వచ్చే ప్రజలకు పారదర్శకమైన, వేగవంతమైన సేవలు అందించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ వసంత్, పర్యావరణ ఇంజనీర్ గోపికృష్ణ, రెవెన్యూ అధికారి కృష్ణ ప్రసాద్, మున్సిపల్ మేనేజర్ రాజేశ్వరి పాల్గొన్నారు.

## ఉచిత కంటి శిబిరంతో 17 మందికి శస్త్రచికిత్సలు



**ప్రజాపక్షం / కాగజ్ నగర్:** కాగజ్ నగర్ పట్టణంలోని కిమ్స్ మల్టిస్పెషాలిటీ ఆస్పత్రిలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ డాక్టర్ కొత్తపల్లి అనిత ప్రారంభించారు. శ్రీ కొత్తపల్లి వెంకట లక్ష్మీ–చంద్రయ్య మెమోరియల్ సర్వీస్ సొసైటీ వ్యవస్థాపకుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని నిర్వహించారు. శిబిరంలో 34 మంది రోగులకు కంటి పరీక్షలు చేయగా, వారిలో 17 మందికి కంటి శుక్లాల శస్త్రచికిత్స అవసరమని వైద్యులు నిర్ధారించారు. ఈ సందర్భంగా డాక్టర్ కొత్తపల్లి అనిత మాట్లాడుతూ, సొసైటీ ద్వారా ఇప్పటివరకు 10 వేల మందికి పైగా ఉచిత కంటి శస్త్రచికిత్సలు విజయవంతంగా పూర్తి చేసినట్లు వెల్లడించారు. శిబిరంలో ఎంపికైన 17 మంది రోగులను సొసైటీ స్వంత ఖర్చులతో రవాణా, భోజన సదుపాయాలు కల్పించి బెల్లంపల్లి లయన్స్ క్లబ్ కంటి ఆస్పత్రికి తరలించి శస్త్రచికిత్సలు చేయించనున్నట్లు వివరించారు. ప్రజలు ఇటువంటి ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని, లబ్ధి పొందిన వారు ఇతరులకు కూడా అవగాహన కల్పించి ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆప్తమాలజిస్ట్ శ్రీనాథ్, ఐ క్యాంప్ ఇంచార్జ్ గోపి, కిమ్స్ ఆస్పత్రి సిబ్బంది, సొసైటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## హైపవర్ కమిటీ వేతనాలు అమలులో ప్రభుత్వాల నిర్లక్ష్యం



**ప్రజాపక్షం / శ్రీరాంపూర్:** సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలు అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర వివక్ష చూపుతున్నాయని సిఐటియు ప్రాంతీయ కమిటీ నాయకులు విమర్శించారు. శ్రీరాంపూర్ ఏరియా ఎస్ఆర్‌పి ఓసిపిలో మంగళవారం నిర్వహించిన కాంట్రాక్టు కార్మికుల జనరల్ బాడీ సమావేశంలో యూనియన్ నాయకులు సంకె రవి, గట్టు మహేందర్, దూలం శ్రీనివాస్ మాట్లాడారు. కోలిండియా తరహాలో సింగరేణిలోనూ హైపవర్ కమిటీ వేతనాలు ఇస్తామని, సమాన పనికి సమాన వేతనం కల్పిస్తామని ఇచ్చిన హామీలను పాలకులు విస్మరించారని మండిపడ్డారు. ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోనే వేతనాలు అమలు చేస్తామని ప్రకటించి, మూడేళ్లు గడుస్తున్నా పట్టించుకోకపోవడం కార్మికులను మోసం చేయడమేనన్నారు. కాంట్రాక్టు కార్మికులలో అత్యధికులు దళిత, బహుజన వర్గాల వారేనని, వారి పట్ల ఈ విధమైన వివక్ష చూపడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా వేతనాల పెంపుపై స్పష్టమైన నిర్ణయం ప్రకటించకుంటే దళిత, బహుజన కార్మికులను ఐక్యం చేసి ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో నాయకులు కాసీపేట రాజేశం, సంపత్ రావు, రాజలింగు, సంపత్, సతీష్, సమ్మయ్య, శీను, నరేష్, హుస్సేన్, సన్నీ పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రమాదాలపై అప్రమత్తత అవసరం

**ప్రజాపక్షం / నిర్మల్ టౌన్ :** టీజీ ట్రాన్స్‌కో ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విద్యుత్ భద్రతా వారోత్సవాల (ఎలక్ట్రికల్ సేఫ్టీ వీక్) సందర్భంగా నిర్మల్ డివిజన్‌లో ఉద్యోగులకు ప్రథమ చికిత్సపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జూన్ 26 నుండి జులై 2 వరకు సాగే ఈ ఉత్సవాల్లో భాగంగా, అత్యవసర సమయాల్లో ప్రాణాలు ఎలా కాపాడుకోవాలో సిబ్బందికి వివరించారు. ఈ కార్యక్రరమానికి నిర్మల్‌లోని స్వప్న మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ నాలం శశికాంత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విధి నిర్వహణలో ఎదరయ్యే విద్యుత్ ప్రమాదాలు, పాము కాటు, ఎండ తీవ్రత వల్ల వచ్చే వడదెబ్బ వంటి అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆయన వివరించారు. బాదితులకు తక్షణమే అందిచాల్సిన ప్రథమ చికిత్స విధానాలపై ద్యోగులకు ప్రత్యక్ష ప్రదర్శన (డెమో) ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ ఉద్యోగులు, సిబ్బంది ఎంతో ఆసక్తితో పాల్గొని, ప్రమాదాల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తమకున్న సందేహాలను వైద్యుడిని అడిగి నివృత్తి చేసుకున్నారు. ఇటువంటి అవగాహన కార్యక్రమాలు ఉద్యోగులలో భద్రతా స్పృహను మరింత పెంపొందిస్తాయని, ఆపద సమయాల్లో తోటివారి ప్రాణాలను కాపాడేందుకు ఎంతో దోహదపడతాయని అధికారులు ఈ సందర్భంగా తెలిపారు. 'భద్రతే ప్రథమం ఆపైనే పని అనే నినాదంతో నిర్మల్ డివిజన్ వ్యాప్తంగా ఈ విద్యుత్ భద్రతా వారోత్సవాలను విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టీజీ ట్రాన్స్‌కో నిర్మల్ డివిజన్ అధికారులు, ఇంజనీర్లు, కార్యాలయ సిబ్బంది మరియు కార్మికులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్ర గాయాలు

**ప్రజాపక్షం / కౌటాల:** కౌటాల మండల కేంద్రంలోని శ్యామ్ మోడల్ స్కూల్ సమీపంలో ఆటో, బైక్ ఎదురెదురుగా ఢీకొన్న ప్రమాదంలో ఒక యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. మంగళవారం జరిగిన ఈ ప్రమాదంలో గురుడుపేట గ్రామానికి చెందిన నీకోడే ఫణీంధర్ (26) తలకు బలమైన గాయమైంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, శ్యామ్ మోడల్ స్కూల్ సమీపంలో బైక్, ఆటో వేగంగా వచ్చి ఎదురెదురుగా ఢీకొట్టుకున్నాయి. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే అంబులెన్స్‌కు సమాచారం అందించారు.క్షతగాత్రుడిని తక్షణ చికిత్స నిమిత్తం సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై స్థానిక పోలీసులు సమాచారం అందుకుని వివరాలు సేకరిస్తున్నారు.

## శిథిలావస్థకు జైనూర్ తహసీల్దార్ కార్యాలయం

**ప్రజాపక్షం / జైనూర్:** కొముురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఏజెన్సీ మండలమైన జైనూర్ తహశీల్దార్ కార్యాలయ భవనం అతి పురాతనంగా మారి శిథిలావస్థకు చేరుకుంది. విలువైన భూ రికార్డులు, భూక్రయవిక్రయాలకు సంబంధించిన కీలక దస్తావేజులు భద్రపరిచే ఈ కేంద్రం దుస్థితిపై అధికారులతో పాటు సిబ్బంది, ప్రజల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. గత వర్షాకాలంలో ఈ భవనం పైకప్పు తీవ్రంగా లీకేజీ కావడంతో వర్షపు నీరు కార్యాలయంలోకి చేరి దస్తావేజులు, రిజిస్టర్లు, కంప్యూటర్ పరికరాలు తడిసిపోయే పరిస్థితి ఏర్పడింది. దీంతో అప్పట్లో అధికారులు భవనం స్లాబ్‌పై ప్లాస్టిక్ కవర్ కప్పి తాత్కాలికంగా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టారు. ప్రస్తుతం ఆసిఫాబాద్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని తిర్యాని, లింగాపూర్, వాంకిడి, కేరమెరి మండల తహశీల్దార్ కార్యాలయాలకు కొత్త భవనాలు మంజూరయ్యాయి. ఇదే తరహాలో అత్యంత ప్రమాదకరంగా ఉన్న జైనూర్ తహశీల్దార్ కార్యాలయానికి కూడా నూతన భవనాన్ని మంజూరు చేయాలని స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు, రెవెన్యూ సిబ్బంది ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## రహదారి ప్రమాదాల నివారణకు సూచికల ఏర్పాటు



**ప్రజాపక్షం / శ్రీరాంపూర్:** జాతీయ రహదారిపై తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో వాటిని నివారించేందుకు ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టారు. శ్రీరాంపూర్ ఎస్ఐ మేకల సంతోష్ ఆధ్వర్యంలో రహదారిపై ప్రమాదకర ప్రాంతాల్లో మంగళవారం ప్రమాద సూచిక బోర్డులను ఏర్పాటు చేయించారు. రోడ్డు మధ్యలో ఉన్న డివైడర్, ప్రమాదకర మలుపులు వంటి ప్రాంతాల్లో వాహనదారులు అప్రమత్తంగా ఉండేలా కార్మికులతో కలిసి ఈ సూచిక బోర్డులను అమర్చారు. ఈ సందర్భంగా ఎస్ఐ మేకల సంతోష్ మాట్లాడుతూ, అధిక వేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్ కారణంగానే ఎక్కువ శాతం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, వేగ నియంత్రణతో ప్రయాణించాలని సూచించారు. ప్రయాణికులను రహదారి ప్రమాదాల నుండి కాపాడాలనే ఉద్దేశంతోనే ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న బ్లాక్ స్పాట్ ప్రాంతాలను గుర్తించి ఇలాంటి హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

## ఐటిఐ అడ్మిషన్ల దరఖాస్తుల గడువు జూలై 10 వరకు పొడిగింపు

**ప్రజాపక్షం / జన్నారం:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఐటీఐల్లో 2026–27 విద్యా సంవత్సరానికి తొలి విడత అడ్మిషన్ల దరఖాస్తుల గడువును జూలై 10వ తేదీ వరకు పొడిగించినట్లు జన్నారం ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపాల్ రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని గడువు ముగిసేలోపు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. అన్ని ఐటీఐల ప్రిన్సిపాళ్లు అడ్మిషన్ల గడువు పొడిగింపు విషయాన్ని విస్తృతంగా ప్రచారం చేసి, ఎక్కువ మంది విద్యార్థులకు సమాచారం చేరేలా తగిన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులు సూచించినట్లు వివరించారు.

# తనిఖీ కేంద్రాల తొలగింపు అక్రమ రవాణాకు గ్రీన్ సిగ్నలా ?

### పాత చెక్ పోస్టుల పునర్దురణకు ప్రజల డిమాండ్

**ప్రజాపక్షం / నిర్మల్ :** రాష్ట్ర ప్రభుత్వం రవాణా సౌలభ్యం పేరుతో అంతరాష్ట్ర, అంతర్‌జిల్లా సరిహద్దుల్లోని తనిఖీ కేంద్రాలను తొలగించిన నిర్ణయం నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాల సరిహద్దు ప్రాంతాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. చెక్‌పోస్టులు తొలగిన తర్వాత సరిహద్దు ప్రాంతాల్లో నిఘా బలహీనపడిందని, దీనిని కొందరు అక్రమ రవాణాదారులు అవకాశంగా మలుచుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో పాత తనిఖీ కేంద్రాలను తిరిగి ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు, వ్యాపార వర్గాలు, ప్రజాప్రతినిధులు ప్రభుత్వాని కోరుతున్నారు. నిర్మల్ జిల్లా పరిధిలోని కళ్యాణి రోడ్ బెల్తరోడ, బోరజ్, వాంకీ మార్గాలతో పాటు సారంగాపూర్ మండలంలోని స్వర్ణ గ్రామం వద్ద గతంలో రవాణా శాఖ, పోలీసు శాఖ సంయుక్తంగా తనిఖీలు నిర్వహించేవి. ఇరవై నాలుగు గంటల పాటు సిబ్బంది విధులు నిర్వహిస్తూ జిల్లాలోకి వచ్చే భారీ వాహనాలను తనిఖీ చేసేవారు. అయితే ప్రభుత్వ నిర్ణయంతో ఆ కేంద్రాలు ఎత్తివేయబడిన తర్వాత ఆయా ప్రాంతాల్లో శాశ్వత నిఘా లేకుండా పోయిందని స్థానికులు చెబుతున్నారు. దీంతో పొరుగు రాష్ట్రాల నుంచి సరైన పత్రాలు లేకుండా సరుకులు తరలిస్తున్నారనే అనుమానాలు వ్యక్తమవతున్నాయి. సరుకు రవాణాపై పసర్యవేక్షణణ తగ్గడంతో ప్రభుత్వానికి రావాల్సిన పన్నుల ఆదాయానికి కూడా గండి పడే అవకాశం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. అంతేకాకుండా అధిక లోడుతో తిరిగే లారీల సంఖ్య పెరగడంతో రహదారులు దెబ్బతింటున్నాయని, ప్రమాదాల ముప్పు కూడా అధికమవుతోందని స్థానికులు చెబుతున్నారు. స్థానికుల ఆరోపణల ప్రకారం సరిహద్దుల్లో తనిఖీలు లేకపోవడాన్ని ఆసరాగా చేసుకుని నిషేదిత పొగాకు, ఉత్పత్తులు, కల్తీ నల్లబెల్లం, ఇతర అక్రమ సరుకుల రవాణా పెరిగే అవకాశం ఉందని అంటున్నారు. అలాగే వ్యవసాయ సీజన్‌లో నకిలీ విత్తనాలు, నాసిరకం పురుగు మందులు కూడా జిల్లాలోకి చేరే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఆరోపణలపై సంబంధిత శాఖలు నిఘా మరింత పెంచాలని వారు కోరుతున్నారు. మరోవైపు సరిహద్దు తనిఖీలు లేకపోవడంతో అనుమానాస్పద వాహనాల రాకపోకలను గుర్తించడం కూడా కష్టమవుతోందని స్థానికులు పేర్కొంటున్నారు. రాత్రి వేళలల్లో భారీ వాహనాల రాకపోకలు పెరగడంతో గ్రామీణ ప్రాంతాల్లో ప్రమాదాల భయం నెలకొంఒందని చెబుతున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో అప్పుడప్పుడు ప్రత్యేక తనిఖీలు నిర్వహించడం కంటే గతంలో ఉన్న శాశ్వత చెక్ పోస్టులను తిరిగి ఏర్పాటు చేయడమే సమర్థవంతమైన పరిష్కారమని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా కళ్యాణి రోడ్, బెల్తరోడ్, బోరజ్, వాంకిడి, స్వర్ణ గ్రామం ప్రాంతాల్లో శబూశ్వత తనిఖీ కేంద్రాలను పునరుద్ధరించి రవాణా, పోలీసు, వాణిజ్య పన్నుల శాఖలు సంయుక్తంగా నిరంతర నిఘా చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు., ప్రభుత్వ ఆదాయ పరిరక్షణతో పాటు అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలంటే ప్రభుత్వం ఈ అంశంపై తక్షణమే దృష్టి సారించాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేట్‌కు దీటుగా విద్య అందించాలి

**ప్రజాపక్షం / లోకేశ్వరం :** లోకేశ్వరం మండలంలోని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం మరియు ప్రభుత్వ ఆసుపత్రి, రైతు వేదికలో కొనసాగుతున్న పార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియ పరిశీలించడంతో పాటు ఆయిల్ ఫాం వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులకు పలు సూచనలు తెలిపారు. మండల గ్రామీణ ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సీజనల్ వ్యాధుల నివారణ పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రతీ రోగికి అందుబాటులో ఉండి సేవలు అందించాలని తెలిపారు. అలాగే రైతు వేదికలో కొనసాగుతున్న ఫార్మర్ రిజిస్ట్రీని త్వరగా పూర్తి చేయాలని ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందేందుకు ప్రతీ రైతు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రీ పూర్తి చేసుకోవాలని తెలిపారు. అలాగే ఆయిల్ ఫాం తోటను సందర్శించి పంట సాగు విధానం దిగుబడి మార్కెట్ అవకాశాలపై రైతుతో చర్చించారు. భవిష్యత్తులో అధిక ఆదాయాన్ని అందించే ఆయిల్ ఫాం వంటి వాణిజ్య పంట సాగుపై రైతులు దృష్టి సారించాలని తెలిపారు. జిల్లా విద్యాశాఖాధికారి భోజన్న, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి రాజేందర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్ ఆర్టికల్చర్ అధికారి రమణ, తహసిల్దార్ సూర్యారావు సంబంధిత అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## నాయబ్రహ్మణ సంఘం అధ్యక్షుడిగా నడిగోట్టు క్రాంతి

**ప్రజాపక్షం/మానకొండూర్ :** మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్లో మంగళవారం మండల నాయిబ్రాహ్మణ సేవా సంఘం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా నాయిబ్రహ్మణ సేవా సంఘం అధ్యక్షులు నీలం మొండయ్య నాయి ఆధ్వర్యంలో ప్రజాస్వామ్య పద్ధతిలో గుర్తులతో ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో మండల నాయిబ్రహ్మణ అధ్యక్షునిగా నడిగోట్టు క్రాంతి నాయి 29 ఓట్ల మెజార్టీతో ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా తిప్పబత్తిని రాజేశం నాయి 12 ఓట్ల మెజార్టీతో ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల కార్యక్రమ సమావేశానికి జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల సంపత్ నాయి, జిల్లా అధ్యక్షులు ఔదుర్తి లక్ష్మణ్ కుమార్ నాయి, జ్లిలా ఉపాధ్యక్షులు కొండూరి అంబదాసు నాయి, నడిగొట్టు కనకయ్య నాయి, జిల్లా కార్యదర్శి నిలిగొండ సదానందం నాయి, జిల్లా సహాయ కార్యదర్శి నడిగొట్టు శ్రీనివాస్ నాయి, శంకరపట్నం మండల అధ్యక్షులు తిప్పాబత్తిని నారాయణ నాయి, ప్రధాన కార్యదర్శి దుబ్బాక మహేశ్ నాయి పాల్గొన్నారు.

## పోలీసుల సేవలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయి

### జిల్లా ఎస్‌పి డా.జి.జానకీ షర్మిల



**ప్రజాపక్షం / నిర్మల్ రూరల్ :** ప్రజల భద్రత కోసం తమ జీవితాలను అంకితం చేసిన పోలీసు సిబ్బంది సేవలు పోలీసుశాఖ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని నిర్మల్ జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ ఎస్పీ డా.జీ.జానకీ షర్మిల ఐపిఎస్ కొనియాడారు. నిర్మల్ జిల్లా పోలీసు కార్యాలయం డీపిఓ లో 1989 బ్యాచ్‌కు చెందిన సుదీర్ఘకాలం విశిష్ట సేవలందించి పదవీ విరమణ పొందిన పోలీసు ఉద్యోగులకు జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన సిబ్బందిని శాలువాలు కప్పి జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, పోలీసు ఉద్యోగం కేవలం ఒక ఉపాధి కాదని ప్రజల ప్రాణాలు, ఆస్తులను కాపాడే అత్యంత బాధ్యతాయుతమైన సేవ అని పేర్కొన్నారు. రాత్రింబవళ్ళు ఎండా, వానా తేడా లేకుండా, కుటుంబాలకు దూరంగా ఉండి విధులు నిర్వర్తించే ప్రతీ పోలీసు ఉద్యోగి సమాజానికి ఆదర్శప్రాయుడని అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో, నేర నియంత్రణలో 1989 బ్యాచ్ సిబ్బంది అందించిన సేవలు చిరస్మరణీయమని, వారి క్రమ శిక్షణ, నిజాయితీ నేటి యువ సిబ్బందికి మార్గదర్శకంగా నిలుస్తాయని తెలిపారు. ఉద్యోగ విరమణ అనేది ప్రభుత్వ విధులకు మాత్రమే ముగింపు అని, సమాజ సేవకు కాదని పేర్కొంటూ పదవీ విరమణ అనంతరం వారు కుటుంబ సభ్యులతో ఆరోగ్యంగా, ఆనంద ఈ కార్యక్రమంలో 1989 బ్యాచ్‌కు చెందిన పదవీ విరమణ పొందిన భైంసా రూరల్ ఏ.ఎస్.ఐ డి.బాబారావు, డీఏఆర్ నిర్మల్, ఏఆర్‌సిసి ఎం.బాలడులను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి సత్కరించారు. ఈ వీడోకలు సమావేశంలో అదనపు ఎస్పీ డి.ఉపేందర్ రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఏఓ ఎం.డి. యూనుస్ అలీ, ఆర్.ఎస్.ఐ. శేఖర్, జిల్లా పోలీసు కార్యాలయ అధికారులు సిబ్బంది మరియు పదవీ వివరమణ పొందిన ఉద్యోగుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## సర్‌లో పాల్గొన్న బోథ్ ఎఎమ్‌సి చైర్మెన్ మల్లెపూల: సత్యనారాయణ

**ప్రజాపక్షం / బోథ్ :** బోథ్ పట్టణంలోని బోథ్ నెంబర్ 249లో నిర్వహించిన సర్ కార్యక్రమంలో బోథ్ ఎఎమ్‌సి చైర్మెన్ మల్లెపూల సత్యనారాయణ, బోథ్ మండల కన్వీనర్ మెరుగు భోజన్న, బీ.ఎల్.ఓ. విజయలక్ష్మీ, డి.ఎల్.ఏ.2 షేక్ అబుద్, కౌసర్, కాంగ్రెస్ నాయకులు యూసుఫ్, షమేందర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటర్లను ప్రత్యక్షంగా కలుసుకుని ఎస్.ఐ.ఆర్. కార్యక్రమం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఓటరు జాబితాలో పేర్ల నమోదు వివరాల సవరణలు, మార్పులు చేర్పులు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అర్హత కలిగిన ప్రతీ పౌరుడు ఓటరుగా నమోదు చేసుకోవాలని, ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ఓటు హక్కు వనియోగం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. ప్రజలు ఎన్నికల ప్రక్రియలో చురుకుగా పాల్గొని తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

## చేనేత పాలకవర్గానికి ఎమ్మెల్యే గంగుల అభినందనలు

**ప్రజాపక్షం/కొత్తపల్లి :** కరీంనగర్ జిల్లా కొత్తపల్లి చేనేత సహకార సంఘం ఎన్నికల్లో బిఆర్‌ఎస్ పార్టీ మద్దతుదారులైన అభ్యర్థులు ఘన విజయం సాధించారు. నూతనంగా ఎన్నికైన ప్రతినిధులు మంగళవారం మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల కమలాకర్ విజేతలకు శాలువాలు కప్పి సన్మానించి మిఠాయిలు తినిపించి అభినందనలు తెలిపారు. చేనేత సహకార సంఘాన్ని మరింత బలోపేతం చేసే దిశగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు దూస మునీందర్, ఉపాధ్యక్షుడు నడిమెట్ల చంద్రమౌళి, కోశాధికారి సిరిపురం హనుమండ్లు, డైరెక్టర్లు ఎలిగేటి రాజేశం, కోడూరి రాజేశం, బిఆర్ఎస్ నాయకులు జమీల్ ఉద్దీన్, ఎస్‌కే బాబా, రాంబాబు, శ్రీకాంత్, ఫక్రుద్దీన్ సుధాకర్, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి శిశుమందిర్‌లో చిత్రలేఖన పోటీ ప్రారంభం

**ప్రజాపక్షం / కొత్తపల్లి :** పర్యావరణ పరిరక్షణపై చిన్నారుల్లో అవగాహన పెంపొందించే లక్ష్యంతో అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 137ఎ కరీంనగర్, వాసుదేవ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సంయుక్తంగా నిర్వహిస్తున్న అలయన్స్ గ్రీన్ పోస్టర్ అవార్డ్స్ పోస్టర్ డ్రాయింగ్ పోటీని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో ప్రారంభించారు. ఈ ఏడాది అలయన్స్ ఇంటర్నేషనల్ ప్రపంచవ్యాప్తంగా ప్రకృతి ప్రేరణమన భవిష్యత్తు కోసం వాతావరణం అనే అంశాన్ని ప్రకటించి పర్యావరణ పరిరక్షణ సందేశాన్ని విద్యార్థుల్లో సృజనాత్మకత ద్వారా విస్తరించేందుకు ఈ పోటీని నిర్వహిస్తోంది. పోటీలో రెండు వయో విభాగాల్లో విద్యార్థులు పాల్గొనవచ్చు. మొదటి విభాగం 4 నుంచి 8 సంవత్సరాలు, రెండో విభాగం 9 నుంచి 13 సంవత్సరాలు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల విద్యార్థులందరూ పోటీకి సంబంధించిన పోస్టర్లను జూలై 13వ తేదీలోపు అలయన్స్ జిల్లా గవర్నర్ కార్యాలయానికి సమర్పించాలి. జిల్లాస్థాయిలో ఎంపికైన ఉత్తమ చిత్రాలను అంతర్జాతీయ స్థాయి పోటీలకు పంపిచనున్నారు. విజేతలకు నగదు బహుమతులు అందిస్తారు. మొదటి బహుమతి రూ.25 వేలు, రెండవ బహుమతి రూ.15 వేలు, మూడవ బహుమతి రూ.5 వేలు. విద్యార్థులు తమ చిత్రాల ద్వారా పర్యావరణ పరిరక్షణ సందేశాన్ని సమాజానికి చేరవేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డా.ఎ.శ్రీనివాస్, డా.సౌమ్య జిల్లా గవర్నర్ కొంజర్ల మహేశ్, ఇంజనీర్ కోల అన్నారెడ్డి, కుమారస్వామి, నాగేశ్వర్, పులాల శ్యామ్, సుద్దపల్లి ప్రసాద్, అల్లాడి ఆనంద్ కుమార్, సాగర్ రెడ్డి, అచీవర్స్ వెంకటేశ్వర్లు, కార్పొరేటర్ గుగ్గిల్లపు రమేశ్, గుజ్జా శ్రీనివాస్, శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల ప్రిన్సిపల్ శ్రీ రణధీర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

### కలెక్టర్ కుమార్ దీపక్

**ప్రజాపక్షం / చెన్నూర్ :** జిల్లాలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఆదేశించారు. చెన్నూర్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న నైపుణ్య అభివృద్ధి కేంద్రం, వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను మంగళవారం ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నిరుద్యోగ యువత ఉపాధి కోసం చేపట్టిన నైపుణ్యాభివృద్ధి కేంద్రం పనులను వేగవంతం చేయాలన్నారు. తుది దశకు చేరుకున్న వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి పనులను అధికారులు, గుత్తేదారులు సమన్వయంతో త్వరగా పూర్తి చేసి ప్రజలకు మెరుగైన వైద్యం అందేలా చూడాలన్నారు. అనంతరం మున్సిపల్ పరిధిలో అమృత్ 2.0 పథకం కింద నిర్మిస్తున్న నీటి ట్యాంక్, పైప్‌లైన్ పనులను పరిశీలించారు. అక్కడి ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించి వంటశాల, పరిసరాలను తనిఖీ చేశారు. ప్రభుత్వ బడులలో అన్ని వసతులు కల్పిస్తూ నాణ్యమైన విద్యతో పాటు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందిస్తున్నట్లు తెలిపారు. పదో తరగతి విద్యార్థులతో మాట్లాడి భౌతికశాస్త్రంలో వారి అభ్యాసన సామర్థ్యాలను పరీక్షించారు. తర్వాత మున్సిపల్ పరిధిలోని 3, 4, 11 వార్డులలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను తహసిల్దార్ మల్లికార్జున్‌తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. జూలై 24వ తేదీ వరకు ఇంటింటి సర్వే నిర్వహించి అర్హులకు ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేయాలని, ఈ ఫారాల పంపిణీ ప్రక్రియను జూలై 1వ తేదీ నాటికి పూర్తి చేసి రోజువారీ పురోగతి నివేదికలను సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత మున్సిపల్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.



## బిజెపి ఎండోమెంట్ జాయింట్ కన్వీనర్‌కు ఘన సన్మానం

**ప్రజాపక్షం / జమ్మికుంట :** కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణానికి చెందిన సీనియర్ భారతీయ జనతా పార్టీ నాయకులు, పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ ప్రజల్లో ప్రత్యేక గుర్తింపు పొందిన బచ్చు శివ కుమార్ ఇటీవల బిజేపి ఎండోమెంట్ జిల్లా జాయింట్ కన్వీనర్‌గా నియమితులైన సందర్భంగా స్థానికి బిజేపి నాయకులు, కార్యకర్తలు ఆయనను మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బచ్చు శివకుమార్‌కు శాలువాలు కప్పి పూలమాలలు వేసి హార్థిక శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ పట్ల ఆయన చూపిన అంకిత భావం, క్రమశిక్షణ, సేవా దృక్పధాన్ని గుర్తించి పార్టీ అధిష్టానం ఈ కీలక బాధ్యతలను అప్పగించిందని నాయకులు పేర్కొన్నారు. బిజేపి సిద్దాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో హిందూ దేవాలయాల పరిరక్షణ, ధార్మిక కార్యక్రమాల అభివృద్ధి, పార్టీ బలోపేతానికి బచ్చు శివకుమార్ నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. ఎండోమెంట్ విభాగానికి సంబంధించిన అంశాల్లో ఆయన అనుభవం పార్టీకి మరింత ఉపయోగపడుతుందని జిల్లాలోని దేవాలయాల అభివృద్ధి, భక్తుల సమస్యల పరిష్కారంలో కీలక పాత్ర పోషిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు.